☞ ఉపాధ్యాయులు వన్, టు, త్రీఅనిచెప్పుచు పిల్లవానిచేత ఈమూడాజ్ఞలు కలిపి ఒకటిక్రింద లెక్కపెట్టించుచు పిల్లలసామర్థ్యమును బట్టి ఆరుగాని ఎనిమిదిగాని చెప్పి చేసినపిమ్మట (డౌన్) నాజ్ఞనియ్యవలయును. వినినతోడనే డంబెల్సు క్రింద ఆనియుండి హాల్టు అనినతోడనే డంబెల్సు క్రిందవంచి కాళ్లుకలుపుకొని (పా) ప్రకారము నిలువవలెను.

సెకండుప్రాక్టీస్ వన్ Second Practice One డంబెల్సు పట్టుకొని నిడువుగా భుజముల సరాసరి యెత్తుకు తీసుకొనివచ్చి డంబెల్సు భుజములవద్దకు వచ్చునట్లుగా మోచేతులు వెనుకకు నదిమి వెంటనే ముందుకు చాచవలెను.

టు Two చేతుల నాయాప్రక్కలకునిడువుగా సాచి, భుజములమీదకు తెచ్చి, పక్కలకు చాచవలెను.

త్రీ Three డంబెల్సు తలపైకి నిడువుగా ఎత్తి భుజములవద్దకు తెచ్చి తిరిగి పైకెత్తవలెను.

☞ ఫస్టుప్రాక్టీస్‌వలెనే చేయించవలెను.

థర్డుప్రాక్టీస్ వన్ Third Practice One కుడిదిక్కునకు కుడికాలు పదిరెండంగుళములపైగా, ఎడమకాలిమధ్య పల్లమునకు, ఎదురగునట్లు, కుడిమడమవేసి, కుడిచేయి, ప్రక్కనుంచి పైదిక్కునకు

నిడుపుగా ఎత్తి, ఎడమచేతనున్న డంబెలు ఛాతిదిగువ ఎడమ ప్రక్కనాని, ఆవైపునకు కొద్దిగా వంగి ఎత్తియున్న డంబెలును చూచుచుండవలయును.

ఛేంజి. Change — చాచియున్నకాలు కలిపి, ఎడమకాలు, ఎడమ వైపునకు పైప్రకారము వేసి, ఎత్తియున్న చేయి పైరీతినాని, అనియున్న చేయి ముందుప్రకారము ఎత్తి ఎడమచేతివైపునకు తిరిగి ఆడంబెలును చూడవలెను.

Two టు — ఎడమకాలు, కుడికాలును కలిపి, ఎడమచేయి ముందురీతినాని, కుడికాలు కుడివైపునకు ముందురీతిని వేసి రెండుచేతుల పైకిపొడిచి, చూడవలయును.

ఛేంజి Change — రెండుచేతుల వక్కసారిగా ప్రక్కలనాని, ఎడమ కాలు ఆవైపునకే ముందురీతిని వేసి, రెండుచేతుల పొడిచి డంబెల్సుచూడవలయును.

త్రి Three — పా॥ లోనిలిచి, చేతులముందుకు పొడిచి, వెంటనే మడిచి ఎడమకాలు ఆవైపునకువేసి ఆదిక్కునకు పొడవవలయును.

ఛేంజి Change — రెండుచేతులు మడిచి, కాలుకలిపి, ముందుకు పొడిచి, వెంటనే వెనుకకులాగి, కుడికాలు కుడివైపునకువేసి, ఆదిక్కునకు పొడిచి, డంబెల్సుచూడవలెను.

☞ ఈలాగునకొన్ని పర్యాయములుచెప్పి బెల్సుక్రిందునుంపింవుడి.

3rd. Lesson. మూడవపాఠము.

లెఫ్టట్ ఫ్రూటు ఫార్వర్డుడౌన్ యువర్ డంబెల్సు. Left foot forward Down your Dumb-bells. — రైట్ ఆఫ్ టరన్ చేసి కుడిపాదము యొక్క మధ్య పల్లమునకు ఎడమమడమ యెదురగునట్లు ఎడమ కాలు ముందుకు 18 అంగుళములు అనగా మూరెడు ముందుకువేసి, వంచి, రెండు డంబెల్సు యొక్క ముందుగుల్లు బొటనవ్రేళ్లయొద్ద కలిపి, భూమిని ఆని, వెనుక గుల్లు ఎడమ కాలియొక్క ఆయాసీల మడమల యొద్దఆనవలయును.

హాల్టు — Halt — డంబెల్సువదలి పైకిలేచి ఎడమపాదము, కుడిపాదము,లో కలుపుకొని (పా) లోనిలువవలయును.

(ఈడంబెల్సు సాధనము చేయునపుడెల్ల కుడికాలు ముందువేయునపుడు లెఫ్టు ఆఫ్ టరన్ యును, ఎడమకాలుముందు వేయునపుడు రైట్ ఆఫ్ టరన్ యును, చేసి పైనచెప్పిన ప్రకారము 18 అంగుళములు ముందుకు వేయుచుండుట మరువకుండ వలయును. ఆలాగునచేయక తప్పిన ఎడల రికవర్ అను ఆజ్ఞయిచ్చి తిరిగిఎప్పటి (పా) లోకి వచ్చినపిమ్మట తిరిగి చేయించుచుండవలయును)

లెఫ్టుఫ్రూటు ఫార్వర్డు రైట్ హేండ్ రెడి అప్ అండ్డౌన్ ట్వెల్వ్ టైమ్సు Left foot forward Right hand ready up & down 12 times. — ఎడమకాలు పైనచెప్పినప్రకారము ముందుకువేసి మోకాలుమీద నెడమచెయ్యి ఆని, కుడిచేతితో కుడివైపున నున్నడంబెలు పట్టుకొని ఛాతీవద్దకు తెచ్చి కనురెప్పపాటు ఆపి తలపైకి చేయి నిడుపు అగునట్టు యెత్తి తిరిగి అదే ప్రకారము దింపుచు గణి పరియాయములు చేయవలయునని యిచ్చు హెచ్చరిక ఆజ్ఞ అని గ్రహించి యుండవలెను.

రెడి. — Ready. — పైనచెప్పినరీతిని కాలుముందుకువేసి డంబెలుమధ్య పట్టిముందుగుండు బొటనవ్రేలియొద్ద భూమినిఆని వెనకగుండును యెత్తిపట్టియుండవలెను.

వన్. — One. — పైచెప్పినరీతిని ఛాతీయొద్దకు యెత్తి రెప్పపాటు ఆపి పైకినిడుపుగా నెత్తవలయును.

డౌన్. Down — మోచేతితో వెనకకుపొడిచినట్లు డంబెలు వడిగా ఛాతియొద్దకు తెచ్చి ముందుచాపియున్న కాలి బొటనవ్రేలియొద్ద ముందుగుండు నుంచవలయును,

☞ ఈప్రకారముటూ, త్రీ, మొదలైనసంఖ్యలఆర్డర్లకు పైరీతినిఎత్తుచు, డౌన్ఆర్డర్లకు పైరీతినిదింపుచు రావలయును. పక్కవానియందు దృష్టి ప్రచురింప జేసి అందరువక్కసారి నెత్తుచు వక్కసారిగా దింపుచూ రావలయును, ఉపాధ్యాయులు, వన్, టు, త్రీ, ఫోర్, ఫైవు, సిక్సు, సెవెన్, యైట్, నైన్, టెన్, లెవెన్, వరకు స్ఫుటముగా ఆర్డర్లుయిచ్చి పిమ్మట టువెల్వు, అనిదీర్ఘముగా పలికి. హాల్టు. అని యెక్కువధ్వనితో చెప్పవలయును.

హాల్టు. Halt — పైరీతినేడంబెల్సు విడిచి (ఫా.)లో నిలువవలయును.

(Right foot forward same exercise with left hand)

రైట్, ఫ్రూట్, ఫార్వర్డు, సేమ్ యక్సర్సైజ్ విత్ లెఫ్టుట్ హాండ్. — కుడికాలుముందువుంచి పైరీతినె ఎడమచేతితో చేయవలయునని తెలుపుహెచ్చరిక ఆజ్ఞగాన ఆలాగున చేయుటకు సిద్ధమై యుండవలయును గానిచేయకూడదు.

రెడి. Ready — పైనచెప్పినరీతిగా కుడికాలు ముందుకుయుంచి యెడమచేతితో డంబెల్సు మధ్యపట్టి యుండవలయును. (పైనయిచ్చిన ఆర్డర్లరీతినే వన్ డౌన్ మొదలుగాగలఆర్డర్లున్ ఇచ్చి యీచేతితోను పన్నెండుసార్లు చేయించవలెను.

(Left foot forward same exercise with both hands.)

లెఫ్టు ఫూట్ ఫార్వర్డు సేమ్ యక్సర్సైజ్ విత్ బోత్ హేండ్సు. — పైరీతిగానే ఎడమకాలు ముందుయుంచి రెండుచేతులతోను పైరీతినిచేయవలెనని తెలుపు హెచ్చరిక ఆజ్ఞ.

రెడి. Ready — రైట్ ఆఫ్ టర్న్ చేసి యెడమకాలు ముందుకువుంచి రెండు చేతులతో రెండుడంబెల్సు పట్టుకొ

పైరీతిగానే రెండిటిముందు గుళ్లు భూమిని అంటి ఉండవలయును

☞ పిమ్మట ఉపాధ్యాయులు పైరీతిగానే ౧౨ పరియాయములు చేయించవలయును

Right foot forward same exercise

రైట్ ఫ్రూట్ ఫార్వర్డు సేమ్ఎక్సర్సైజ్. — కుడికాలు పైరీతిని ముందుకు యుంచి పైరీతిగ రెండుచేతులతో చేయమని చెప్పుహెచ్చరిక.

☞ దీనిఅర్డర్లు అన్ని పైరీతినే ౧౨ సార్లు కుడికాలుమీద చేయించవలయును.

హాల్టు. Halt — డంబెల్సుకలిపి క్రిందయుంచి లేచికుడికాలు డంబెల్సువద్దనేయుంచి ఎడమకాలు తెచ్చికుడికాలితో కలుపుకొనవలయును.

యస్ట్రైడ్. Estride — ఎడమకాలు ఎడమచేతివైపున ౧౨ అంగుళము కుడికాలు కుడిచేతివయిపున ౧౨ అంగుళములు వకటితరువాతవకటి వేగముగా వేయవలయును

Through the legs over the head 12 times.

త్రుది లెగ్సు ఒవర్ ది హెడ్ట్వెల్వు టైమ్సు. — కాళ్లమధ్యకు వడిగా రెండుచేతులుపోనిచ్చి వెంటనే తలమీదకు చేతులు నిడుపయేటట్టు తెచ్చి తిరిగి అదేప్రకారం ౧౨ పరియాయములు చేయవలయునని తెలుపుహెచ్చరికాజ్ఞ.

రెడి. Ready — డంబెల్సు రెండును రెండు చేతులతోను బట్టి వంగియుండవలెను.

వన్. One — పైనచెప్పినప్రకారం కాళ్ళమధ్యకు పోనిచ్చి తలపైకి రానియ్యవలయును.

టు. Two — తలపైని నిడుపుగావున్న చేతులువడిగా కాళ్ళమధ్యకు వచ్చునట్లు నడుమువంచి ఆవిసుదుననే పిక్కలవద్దనుంచి కాళ్ళగుండ చేతులునిడుపుగా వెనకకు విసిరివెంటనే తలమీదకుతెచ్చి నడుమువిరిచి తల

త్రిడంబెల్సు చూచుచునిలువ వలయును.

త్రీ. Three.
ముందు ప్రకారమే కాళ్లు వంగ నివ్వక కాళ్ల మధ్యగానె వెనుకకుపోనిచ్చి తిరిగిఅదే ప్రకారం తల పైకి తేవలయును.

☞ (ఈప్రకారము ఉపాధ్యాయుల ఆర్డరు సంఖ్యలకెల్ల చేయుచుండవలెను.)

లెగ్సు టుగెదర్. Legs together
(చేతులునిడుపుగా తలపైనయుండగానే) పైకెగిరి రెండుకాళ్లు ఏకరూసారిగా మధ్యకలుపు కొనవలెను.

బెండ్. Bend
రెండు మోచేతులు వెనకకు వెళ్లునట్లు డంబెల్సు రెండు ఆయా భుజముల వద్దకు వచ్చునట్లు ఛాతి ముందుకు విరుగునట్లు క్రింది కదమ వలయును.

బెండ్. Bend
పిడికిళ్లు మణికట్లవద్దకు వచ్చునట్లు తొండము మోస్తరుగా చుట్టి ఆయా చంకలలోకి డంబెల్సు తేవలెను.

డౌన్. Down
చేతులు నిడుపుగా తొడల వద్దకు విడిచిపెట్టవలయును.

బెండ్. Bend
చేతులు తొండము మోస్తరుగా చుట్టి డంబెల్సు ఆయా చంకలలోనికి తేవలెను.

బెండ్. Bend
భుజములపయికి డంబెల్సువచ్చునట్లు మణికట్లుత్రిప్పవలెను.

వన్. One
భుజముల వద్దనుంచి చేతులు నిడుపగునట్లు డంబెల్సు పయికి పొడవ వలయును.

తిరిగి యదేప్రకారం బెండ్, బెండ్, డౌన్, బెండ్, బెండ్, టు, యని యుదేప్రకారం, అంకెమాత్రము ఒకటిచొప్పున హెచ్చించి లెక్కింపుచు పన్నెండు పరియాయములు చేయించవలెను.

సిట్అండ్‌స్టేండప్, 12 టైమ్సు.
పన్నెండు పరియాయములు కూర్చుని లేవ వలయునని తెలుపు హెచ్చరిక ఆజ్ఞ.

వన్. One
చేతులు వెనుకకు విసిరి యవితిరిగి ముందుకువచ్చు విసురున కూర్చుని లేచి యావిసురుననే డంబెల్సు భుజముల వద్దకుతెచ్చి ఆపవలెను.

టు. Two
అదేప్రకారం కూర్చునుటలోనే వెనకకు విసిరి కూర్చుని, డంబెల్సుముందునుంచి పయికివచ్చు విసురునలేచి పయిప్రకారమాపవలయును.

12 పరియాయములు యీప్రకారము చేయించి ఏస్మాట స్టెడి, అని ఆజ్ఞయిచ్చి నిలిపి హాల్టుఅను ఆజ్ఞ యివ్వవలయును (పిల్లలు భుజముల వద్దనున్న డంబెల్సు తొడలవద్దకు తెచ్చి నిలువవలెను) ఉపాధ్యాయు లట్టెండెన్సు వేయవలసివున్న వేసి డంబెల్సు ఉండు స్థలము వైపుకు తిరుగుట చెప్పి ఆవైపునకు అంతా తిరిగిన పిమ్మట స్లో మార్చి అని ఆర్డరుయిచ్చి నెమ్మదిగా నడిపించి ఒకరితరువాత నొకరి చొప్పున సద్దులేకుండ డంబెల్సు వుంచునటుల జాగ్రతపెట్టి, అదే ప్రకారము తిరిగి ఎప్పటి స్థలమునకు వచ్చునట్లు ఏట్టపరచి, చెప్పవలసి యున్నసంగతులు బోధించి శాల్యూట్ మొదలయిన పనులు చేయించి క్లాసు క్రమప్రకారము విడువ వలయును.

ఫోర్తులెసన్ 4th Lesson.

పయినచెప్పిన రీతిగా నిలిపి, మూడవ లెసన్ రీతిని డంబెల్సు ఉంపించవలెను.

లెఫ్టుఫూట్ ఫార్వర్డు అండ్‌ఫూట్ రికవరు రైట్‌హాండ్ రెడీ అప్ అండ్‌డౌన్ నైన్ టైమ్సు.
Left foot forward foot recover Right hand ready up and down nine times
ఎడమకాలు ముందుకుఉంచి, కుడిచేతితో డంబెల్సుబూని, చేయిపయికి నిడుపుగా ఎత్తుచూ, కాలు కూడా వెనుకకుతీసి, ఎడమకాలిలో కలిపి, చేయి నిడుపుగానేయుంచి! గుళ్లుచూచుచుండె ఫార్వర్డు అను నప్పుడెల్ల కాలుముందుకు యుంచి డౌనఅను నప్పుడెల్ల డంబెల్సు ఛాతివద్దకు తెచ్చి, కాలిబొటనవ్రేలి వద్ద ముందుగుండు అనుచుండవలెనని, చెప్పు హెచ్చరిక.

రెడీ.
ఎడమకాలు డంబెల్సుమధ్య ఉంచి, కుంచి, కుడిచేతి

Ready, తో ఘూమిని అని ఉండవలయును.

వన్. One. చేయియంత మాత్రము వంచక పయికి నిదుపుగా ఎత్తుచూ, ముందుకాలు వెనుకకాలితో కలిపి, డంబెలుపయి చూపునిలిపి, ఉండవలెను.

ఫార్వర్డు. Forward. చెయ్యివంచకయే ఉంచి, ఎడమకాలు ముందుకు వేసి కుంచి, చూపు డంబెల్సు పయిసారించి, యుండవలెను.

డౌన్. Donn. చేయి వంచి డంబెల్సు ఛాతివద్దకు తెచ్చి రెప్పపాటు ఆపి ఎడమబొటమని వ్రేలివద్ద ముందుగుండు అనవలయును.

(టు. ఫార్వర్డు డౌన్ త్రిఫార్వర్డుడౌన్ అని అంకె మాత్రమొకటొకటి హెచ్చించి నైన్ వరకును చెప్పి హాల్టుఅను ఆజ్ఞనిచ్చి డంబెల్సు అందరు వకటేసారిగా క్రిందయుంచి (పొ) యుంచునటుల భద్రపరుపవలయును.

రైట్‌ఫూట్‌ఫార్వర్డు సేమ్‌యక్సర్‌సైజ్ వుత్‌లెఫ్టుట్‌హాండ్ Right foot forward same exercise with left hand — పయిన చేప్పినప్రకారము కుడికాలు ముందుకుయుంచి ఎడమచేతితో చేయుడని తెల్పు హెచ్చరిక (ప్రతిపనియును శరీరము బిగబట్టి పట్టుదలతో చేయవలయును గాన మధ్య మధ్య "బాడిస్టిఫెన్" (Body stifen) అనునాజ్ఞ నిచ్చుచుండవలెను.)

రెడీ. Ready. కుడికాలు ముందుకుయుంచి ఎడమచేతితో డంబెల్సు పట్టి వెనకనున్న కాలుగాని పట్టిన చేయి గాని వంగనివ్వక దృఢపర్చి యుండవలెను.

వన్. One- కుడిచేయివలెనే యీచేయివంగనివ్వకయే నిదుపుగా వకటేసారిగా ఎత్తి కుడికాలు కలుపుకొనవలయును.

ఫార్వర్డు (Forward) ముందురీతిగా కుడికాలు ముందుకు వేయుడు.

డౌన్ Down డంబెలుఛాతీవద్దకు రానిచ్చి కుడికాలి బొటనవ్రేలివద్ద ముందుగుండు అనవలెను

☞ కుడిచేతికంటె ఎడమచేతికి ఎక్కువసాధకము కావలెను గనుక ౧౨ పరియాయములు చేయించి (హాల్టు Halt) చెప్పిపయిరీతిగానిలుపు జేయవలయును.

లెఫ్టుఫూట్ ఫార్వర్డు సేమ్ యక్సర్‌సైజ్ విత్ బోత్ హాండ్సు.

Left foot forward same exercise with both hands

ఎడమకాలు ముందుకుయుంచి రెండుచేతులతోను జేయవలెనని చ్చుహెచ్చరికఆజ్ఞ.

రెడి. Ready. ఎడమకాలు ముందుకుఉంచి, రెండు చేతులతోను పయిరీతినిపట్టి యుండవలయును.

☞ వన్. ఫార్వర్డు. డౌన్, మొదలగు ఆర్డరులు వెనుకటితీరుననే చెప్పచేయుంచవలయును,

One, forward, Down, &c, (as before)

రైట్ ఫూట్ ఫార్వర్డు సేమ్ యక్సర్‌సైజ్, Right foot forward same exercise — కుడికాలుడంబెల్సు మధ్యయుంచి పయిరీతినేచేయవలెను అని తెల్పుహెచ్చరిక ఆజ్ఞ (దీనియార్డర్లుయన్నియు పయిరీతినేచెప్పవలెను)

స్టెప్ టు ది ఫ్రంట్ Step to the frient — ఎడమకాలు ఎడమడంబెలు ప్రకటను కుడికాలు కుడిడంబెలు ప్రకటను ఒకట తరువాత ఒకటి చాప్పున వేయవలయును.

యస్ట్రైడ్ (Estride) పయిపాఠమున చెప్పియున్నతీరుననే.

త్రుదిలెగ్సు వవర్‌ది హెడ్ సెకెండ్ మోషన్ Through the legs over the hed 2nd motion — పయిపాఠములో చెప్పియున్నతీరుననే డంబెల్సుపూర్తిగా పయికితెచ్చినపిమ్మట, డంబెల్సు ఛాతీవద్దకువచ్చునట్లు మోచేతులు క్రిందికిదమివెంటనే పయికిపొడిచి చూచుచుండవలెనని దెల్పు హెచ్చరికాజ్ఞ.

వన్. (One) పయిహెచ్చరికలో చెప్పినప్రకారముచేయవలెను

టు. (Two) నెమ్మదిగాకాళ్లమధ్యకు పోనిచ్చిపయిప్రకారము చేసి, చూచి, ఉండవలయును,

ఈప్రకారము పయిఆర్డర్లవలెనే జేయించి, బెండ్ (Bend) అను

నాజ్ఞయిచ్చి, డంబెల్సు ఆయాభుజముల ప్రక్కలకువచ్చునట్లు చెయించవలయును.

పార్వర్డు అండ్ బ్యాక్ ముందుకుపొడిచి వెనకకులాగి, రెండుప్రక్కల స్ట్రెచ్ అవుట్ అండు కు రెండుచేతులు వకసారిగా చాచియథా రికవర్ అప్ అండ్ బెండ్-స్థానమునకు ముడిచి పయికెత్తి భుజములపయికి వేవలయునని ఇచ్చుహెచ్చరిక

forward and back stretch out and recover up and bend

వన్ (One) ఉపాధ్యాయులు ఈఆర్డరు యివ్వడముతోడనే క్లాసులో,నియమింపబడిన పిల్లవాడు వన్ అనిబిగ్గరగాచెప్పి పొడిచిలాగి టు, యని జెప్పి సాచి ముడిచి త్రి యని జెప్పి ఎత్తిదింపవలయును తత్తిమ్మాయావత్తుఆపిల్లవానితో కలిపి చేయవలయును ఉపాధ్యాయులిచ్చు టు, త్రి. మొదలు ౧౨ ఆజ్ఞలలో ప్రతిఆజ్ఞకు వన్, టు, త్రి, యనినియమింపబడ్డచిన్నవాడుఅనుచూ పయిన చెప్పినప్రకారమందరు చేయుచుండవలెను పిమ్మట ఉపాధ్యాయుడు డౌన్ అనిచెప్పి డంబెల్సుతొడలను చేర్పించవలెను

సిట్ అండ్ స్టేండప్ ౧౨ టైమ్సు సెకెండ్ మోషన్ Sit and stand-up 12 times 2nd motion.	చేతుల పూర్వున కూర్చునిలేచి, చేతులు నిడుపుగావచ్చినప్పుడెల్ల కనురెప్పపాటునిలిపి, చంకలలోనుంచి డంబెల్సు వచ్చునట్లు మోచేతులు వెనకకుదూస్తూ రావలయునని చెప్పుహెచ్చరికయాజ్ఞ
రెడి. Ready.	డంబెల్సు ఆయాచంకల వెనుకప్రక్కలకు వచ్చునట్లు మోచేతులు వెనుక కదమి మోకాళ్ళు ముందుకుకొద్దిగా కుంచి పైహెచ్చరికలో చెప్పినప్రకారము చేయుటకు సిద్ధముగ ఉండవలయును.
వన్ One.	వెనుకకు విసిరి కూర్చుని, అవిముందుకువచ్చువడనే పైకిలేచి, పయిహెచ్చరికలో ప్రకారము చేయవలయును.

టు. త్రి, మొదలైన ఆర్డర్లు చెప్పివెనుకవలె క్లాసువిడువవలెను.

౫-౬ పాఠములు. [5&6 Lessons.]

(బాగుగా అలవడినపిల్లలకు 3-4లు 5-6 పాఠములుగామార్చి చెప్పు విధము.)

ఇందుల 3-4 పాఠముల మొదటి 4 ఆర్డర్లు 3 పా॥ సంఖ్యార్థరిచ్చినపిమ్మట ఎబౌట్ (about) చెప్పుచూ 5 పా॥ లోను ఫార్వర్డు (fourward) అనుఆర్డరిచ్చినపిమ్మట ఎబౌట్ (about) చెప్పుచూ 6 లోనుయస్ట్రైడ్ (astride)చెప్పి రెట్టి వెడల్పుగావేయించి ఎడమకుతిరిగి ప్రక్కలకు నడిమువ్వమీద తిరిగి ఆయా చేతులు వెలుపల రెండవదికాళ్లమధ్యను వచ్చునట్లుగాను, ముందుకుతిరిగి రెండుచేతులు మధ్యను పోవునట్లుగాను ఏకపూర్వున వేగముగాజేసి తలమీదుగ రావేగమే భుజములమీదకదిమి ఎత్తి1 టిగాఎన్నుచూ 5లోను ఆయాప్రక్కలకుపాదములుత్రిప్పక-వంచకయే-ండుము వద్దనుంచిత్రిప్పి,ఆయాపాదములవద్దనుమధ్యను-వెన్నదిగాదింపిభూమినానిఎత్తి వకటిగా ఎన్నుచూ 6లోను హస్తద్వయంబు మదగజ తుండములభాతిని కక్షములలోనికి ఇరుప్రక్కలనుండి జుట్టితెచ్చి తిరిగి విప్పి పిడికిలి విప్పి చుట్టి భుజసిఖరములనునాని వకటిగాఎన్నుచూ 5 లోను-వక్షస్థలంబునకు జుట్టితెచ్చి ఆయాప్రక్కలకువిప్పి కక్షములలోనికిజుట్టి విప్పి రేవుతలనాని వకటిగాఎన్నుచూ 6లోను సిట్టుఅండు స్టాండప్లో పాదములు వెడల్పుగావేయించి మోకాళ్లు కలయునట్లుగానూ లేచి, చేతులు నిడుపుగాతీసుకొనివచ్చు చూపి అచ్చటనుండికక్షములకదిమి వకటిగాఎన్నుచూ 5 వ పా॥ను- అదే ప్రకారము కూర్చుని లేచుటలో పున శిరస్సుపైకె నిడుపుగారానిచ్చి అచ్చటనుండి కక్షములకుం జుట్టితెచ్చి వకటిగాఎన్నుచూ 6వపా॥లోను ఏర్పరచి చెప్పిజాగ్రత్తగావన్ని చెయించవలెను.

నైమిత్తికముగా జేయు తుపరి పాఠము.

ఫస్టు యక్సరైజ్ సిక్సుటైమ్సు (1st exercise 6 times.]

ఒక్. One.	పోజిషన్లో నిలిచి డంబెల్సుచేతులంబూని, చేతులలోపల భాగము, ముందునకు వచ్చునట్లు, పిడికిళ్లుముందునకు త్రిప్పి మోచేతుల పైభాగము ప్రక్కలకు నదిమియుంచి, ఒకటి తరువాత నొకటిచొప్పున భుజములవద్దకు డంబెల్సురానిచ్చి, వెంటనే తొడలప్రక్కలకు పోనిచ్చి క్లాసందరు, వన్, అనుచు రెండవసారి అదేప్రకారం, అందరుకలసి చేసి, టు, అనుచును, పైఆర్డరుప్రకారము ప్రక్కకుఅంకెహెచ్చింపుచు ఆరుసార్లు చేసి(పొ) లో నిల్చియుండవలెను.
టు. Two.	పైనచెప్పినప్రకారమె ఆరుసార్లు రెండుచేతులతోనుఒకసారిగా చేయవలయును (దండపైభాగముబుజను)

సెకండ్ యక్సర్సైజ్ [2nd exercise.]

ఒక్. One.	పొజిషన్ మారనివ్వక రెండుచేతులు ముందునకు, చా లు, రెండు డంబెల్సు ముద [illegible]

వాత నొకటిచొప్పున భుజశిఖరముల జేర్చి, ఒక్ అని అందరు
జెప్పి నియమితవరకును జేసి (పొ) లో నిలిచి యుండవలెను.
(దండ పక్క భాగము రువగును.)

టు. అదేప్రకారము రెండు చేతులతోను ఒక్కసారిగా అందరు
Two. కలిసి చేసి, పైరీతి నే లెక్కింపవలయును

థర్డు యక్సర్ సైజ్ (3rd exercise.)

ఒక్. (పొ) లో నిలిచి రెండు చేతులు పిడికెళ్లు పైకుండునటుల, ఆ
One. యాప్రక్కలకు నిమురుగాచాపి ఒకటితరువాత నొకటిచొప్పున
భుజశిఖరములమీదనాని, వెంటనే నిమురుచేసి, ఒక్ అని లె
క్కించి మరల దేప్రకార మారుసార్లు చేసి, (పొ) లో నిలిచి
యుండవలయును.

టు. పైరీతిని రెండు చేతులతోను ఒక్కసారిగా చేయవలయును
Two. (ముంచేతికండ పెరిగి బలపడును.)

ఫోర్తు యక్సర్ సైజ్ (4th exercise.)

ఒక్. రెండు చేతులు తలతో సమానమైన ఎత్తున ఆయాప్రక్కల
One. కు నిమురుగాచాచి, ముందునుండి నిమురుగా తెచ్చి ముక్కు
వద్ద రెండు డంబెల్సును నెమ్మదిగా జేర్చుచుండవలయును.
అటులజేరినపుడెల్ల ఒకటిచొప్పున ఆరుపర్యాయములు లె
క్కించుచు చేయవలయును

టు. అదేప్రకారము ప్రక్కలకు చాచి డంబెల్సు భుజశిఖరముల
Two. వద్దకు వచ్చునటుల మోచేతులవద్దనుంచి ఒకటితరువాత
నొకటి చొప్పున ఆకాశముమీదకు పొడుచుచుండవలయును
(అటుల రెండుచేతుల పొడిచి ఒకటిచొప్పున ఎన్నుచు ఆరు
సార్లు చేయవలయును.)

ఫిప్తు ఎక్సర్ సైజ్ (5th exercise.)

ఒక్. (ఫోర్తు ఎక్సర్ సైజ్ రీతినే.) రెండుచేతులు ఒక్కసారిగా,
One. ఆకాశము వైపునకు పొడుచుచు తిరిగి భుజములపై కదు
ముచు రావలయును.

(ఇది భుజశిఖరముల కమితబలమిచ్చును.)

Two. ఆకాశము వైపునకు డంబెల్సుపొడిచి, వెంటనే క్రిందువైపు
కు త్రిప్పి ఆయా ప్రక్కల నుండియే, చక్రాకారముగా
గజతొండములతీరున చంకలలోనికి చుట్టుచు రావలయును,

సిక్తు యక్సర్ సైజ్ [6th exercise.]

ఒక్. నడ్డివంచి, ఛాతిముందుకు దించి, మోకాళ్లు కొద్దిగావంచి
One. పిడికెళ్ల వెనుక భాగము తొడల నానించి, ఒకటితర్వాత
నొకటిచొప్పున భుజముల ఎత్తునకు తెచ్చుచుండవలెను.

టు. పయిప్రకారము రెండుచేతులు ఒక్కసారిగా చేయుచుండ
Two. వలెను, (దండపయి నరములకు, మిగుల బలమిచ్చును.)

సెవెన్తు యక్సర్ సైజ్ (7th exercise.)

ఒక్. రెండు చేతులతోను డంబెల్సు మధ్యభాగమును క్రిందికి జార
One. విడిచి, పయిబంతిని జాగ్రత్తగా బట్టి, డంబెల్సు చేతులతో
సరాసరి నిదుర్కుండునటుల చేతులాయా ప్రక్కలకు నిమురు
గాచాచి, ముందునుండు గుండ్లు ముందునుండి చక్రాకారము
గాత్రిప్పుచుండవలయును. (ఆరుసార్లు, సైడి .హోల్టు.)

టు. అదేప్రకారము చాచి వెనుకనుంచి ముందునకు త్రిప్పుచుండ
Two. వలయును. (మణికట్లును భుజములును బలపడును.)

ఎయిత్ యక్సర్ సైజ్ [8th exercise.]

ఒక్. రెండుడంబెల్సుపట్టి కుడిమకాలు ముందునకు మూరెడు పయి
One. గవేసి, వంచి, కుడిచేయి నిడుపగునటుల డంబెల్సు ముందునకు
పొడిచి, ముడిచి, ఒక్ అని లెక్కించి తిరిగి పొడిచి ముడిచి
టు, అనియును యీప్రకార మారుసార్లు చేసి ఆగవలెను,

టు. రెండుచేతులతోను ముందునకు పొడిచి ముడుచుచుండవల
Two. యును, (అటుల పొడుచునపుడు గాని ముడుచునపుడుగాని
ఛాతి ముందున కుబికియే యుండవలయును గాని లోపలకు
ముడుచుకొనియుండరాదు. (ఛాతివిశాలమగును.)

నైన్తు యక్సర్ సైజ్ (9th exercise.)

ఒక్. పయినచెప్పిన ప్రకారము కుడికాలు ముందునకువేసి, యెర
One. చేయిపయికుండునట్లు పొడిచి ముడుచుచుండవలయును.

టు. [illegible]

(రెక్కలు-గూళ్లకు బలమిచ్చును, ఛాతి పెరుగును.)

టెన్త్ యక్సర్ సైజ్ (10th exercise.)

వన్. సెవెన్తు లెస్సన్ నేటివ్ డ్రిల్ లో చెప్పిన ప్రకారం, డంబెల్సు
One. బూని, పాదాదండెము తీయున శరీరముముందునకు చాచి వె
నుకకొంతులమీదకూర్చున్నప్పుడు, వకటిగా లెక్కింపుడు
టు. నేటివ్ డ్రిల్ లో రీతినే వంపుదండెము యెడమకుడిచేతుల మీ
Two. ద క్రమముగ జేసి వకటిగా లెక్కింపుడు ఆరుసార్లు జేసి ఉపా
ధ్యాయులిచ్చు, హాల్టు అను ఆజ్ఞతో కూడ డంబెల్సుతో భూ
మినిల్తోచివైచి నిలిచియుండవలయును.

ఎలివెన్తు యక్సర్ సైజ్ [11th exercise.]

వన్. వెల్లకితలగా పండి, చేతులుమిన్నగాచాపి, కాళ్లుకదలకుండు
One. నటుల రెండు డంబెల్సు కాళ్ల వ్రేళ్లవద్దకు వచ్చునటుల
లేచుచూ తిరిగి పయి ప్రకారమే పరుండుచూ ఆరుసార్లు చే॥
టు. పయిజెప్పిన ప్రకారం వెల్లకిలగా పడుముపూర్తముమీద పరుం
Two. డి వకటితరువాత నొకటిచొప్పున మోకాళ్లు యెంతమాత్ర
మొంచకుండ నిట్టనిలువుగా నేరుగాముక్కునకు సూటిగా
ముఖముమీదికి రానిచ్చుచు, తిరిగాదారి నచే ప్రకారము నేరు
గా భూమినంటించుచూ, వెంటనే వకటిగా లెక్కింపుడు ఆ
రుసార్లు చేయవలయును.

టువెల్తు యక్సర్ సైజ్ (12th exercise.)

వన్. పయినచెప్పినప్రకారమే పరుండి పయిరీతినే రెండుకాళ్లు వొ
One. కటిసారి రానిచ్చుచూ వకటిసారిగా భూమితో సమాన
ముగా పరుంచుచూ రావలయును. (ఉదరముతగ్గి నడుము
సన్నమయి బలపడును.)

సీ. చిన్నవారైనను బెద్దవారైనను జేరి యందఱుదీనిఁజేయవచ్చు
ఏదేహభాగంబు నేనిఁబెంచఁగవచ్చు నొకటిరీతిగ దేహముంచవచ్చు
ఒంటరిగానైన, నొకటికాలంబున పెక్కురైనను బన్నిఁ జేయవచ్చు
ఏహాని నెనయక యొత్తిదింపఁకవచ్చు హాయిగాసుఖనిద్ర నందవచ్చు
గీ. గానమానవుండు పూనికతో దీనిఁ, బూనిచేసెనేని పూర్ణబలము
[illegible] బ్రదుకవచ్చు [illegible] బడయవచ్చు

బారుగుండ్లసాధకము.

బార్ బెల్సు ఎక్సర్ సైజ్.



Bar-bells Exercise

శ్రీరామచంద్రరక్షక।
సాహసారసువిచక్షణయ్యమిపరదా।
ధీరత్వమొసగిబ్రోవర।
సారతవిద్యార్థులెల్లసాములు నేర్వన్।
పెద్దలారసదువిద్యార్థులారయో।
వత్సలారసుజనవర్యులార।
పూనిదీనిజేయభువనరక్షకుడిచ్చు।
శాంతబుద్ధిమీకు సదయుడగుచు॥

ఈయభ్యాసకుని-ఛాతి వెడల్పును-దారుఢ్యమును-పున్నతమునుబట్టి మూడడుగులారంభము నాలుగడుగుల పొడవును, 18 పౌనులు మొదలు 40 పౌనులవరకు శక్తినిబట్టి బరువునుగలిగి చివరలను వెలగపండులరీతిని రెండువోటువులగు గుండ్లుకలిగియుండు రమ్ము సాధకము. ఇది ఇనుము మొదలగు లోహములతో చేయించుట వాడుకైనను దృఢకఱ్ఱనది యువు దొరికినచో, బాగుగ చిత్రిక పట్టించి బరువునకు తగినసీసము గుండ్లలో పోయించి, దానిపై పుత్తడిబిళ్లలు తాపించి బరువుతెలియు సంఖ్యలు చెక్కించి మెరుగుచేయించినచో హానిలేని రమ్యసాధకమై హెచ్చరికను కలుగచేయును. (ఇనుమైనచో మధ్యకొయ్యకు చర్మముముడిపించుట శ్రేయస్కరము.) ఈసాధకము (బోత్ అరండిస్టెన్సులో) బారెడుదూరము ప్రతివాని మధ్యయుండునటుల క్లాసు-తిరగతులుగా యేర్పాటుజేసి చేయించవలయును. డంబెల్సు లుపులలో, యుపయుక్తమైన నిలుపదగు ఈసాధకమునకును, యింటిపనులకును, యుపయుక్తమగునట్లును, వారివారి పిడికిలికమరునట్లును, పొడవు-బలువు-లావునుగల ఇనుప గుండుమును-జాగ్రత్తపఱచి, నిత్యమెడతెగ కుపయోగించుచున్న యుభయతారకంబై యున్నతభుజములు గలిగి శరీరారోగ్యంబున మెలగి సౌఖ్యమూలంబులను చలగి చిరకాలమీభవి జీవింపనచ్చు ఘనదేహదారుఢ్యంబు గైకొనవచ్చు॥

బార్ బెల్సు ఎక్సర్ సైజ్ Barbells Exercise బారుగుండ్లసాధకము.

1 వ, పాఠము. 1st. Lesson ఫస్టు లెసన్.

క్రింద యుంచుటకు సిద్ధముగండు. Ready to Down. (రెడీటుడౌన్.)

జెల్లుమధ్య కొయ్య-కాలిబొటనవ్రేలుకు తాకునట్లు-శరీరము దృఢపర్చి. నెమ్మదిగావంగి భూమినాని వదలక కాళ్ళుబిగదన్ని నిల్వవలెను.

మొదటిసాధకము ఫస్టుప్రాక్టిస్ Ist. Practice

ఒకటి వన్ (One) } నెమ్మదిగా చేతులు ముడుచుచు ఛాతివద్దకు తెచ్చి గోళ్లు ముందునకు కానివించునట్లు మోచేతులు వీపువైపునకదిమి రెక్కలు నొక్కి వెంటనే నెమ్మదిగాను తలపైకి నిడుపుగాను యెత్తిచూచుచుండవలయును.

దింపుడు, డౌన్ (Down) } ఛాతివద్దకునెమ్మదిగాతెచ్చిముందురీతినేరెప్పపాటాపి యథాస్థానమున యథారీతిదించిపట్టియుండవలెను.

ఈప్రకారమాఱుసార్లు వకటి హెచ్చింపుచు ఆరువరకు చెప్పి రొ ట్టింపుచూ ప్రతి సంఖ్యార్థక్కకును. యెత్తినపిమ్మట దింపుడు (డౌన్) అనునాజ్ఞయిచ్చి పైరీతిని, వడిజడిమలు లేకుండ జేయించి, ముగింపుడు (హాల్టు (Halt)) ఆజ్ఞనిచ్చియందరు వక్కసారిగా జెల్సు (పట్టుకొయ్య) విడిచి నిలచియుండునటుల జాగ్రత పెట్టవలయును.

రెండవ సాధకము సెకెండ్ ప్రాక్టిస్ 2 nd. Practice

సిద్ధముగండు రెడి (Ready) } గుళ్ళకు చిటికినవ్రేళ్లు తాకునట్లు బారుచిగుళ్లుపట్టి అవయవములు దృఢపర్చి యుండవలెను.

ఒకటి వన్ (One) } భుజశిఖరములవద్దకు నెమ్మదిగాలాగి వెంటనే లేచి నిలిచి లేచీ లేవడములోనేతలపైకినిడుపుగాయెత్తి, కొయ్యమెడగుళ్ళనానునట్లు వెనుకకువంపి, అదిమి వెంటనే తలపైకిచేతులు నిడుపుగాయెత్తి చూచుచుండవలెను.

దింపుడు: డౌన్ (Down) } గుళ్లు భుజశిఖరముల వద్దకు వచ్చునట్లు తలవెనుకకు విరిచి మోచేతులు వీపువైపునకు యుండునట్లు వెనుకకు వడిగా యదిమి నెమ్మదిగా ముందునకు వంగి కాళ్లబొటనవ్రేళ్లకు తాకునట్లు క్రిందకు నెమ్మదిగా దింపవలెను.

మొదటిసాధకముతీరుననే ఆరుసార్లుచేయించి ముగింపవలెను.

3వ సాధకము. థర్డుప్రాక్టిస్ 3 rd. Practice

సిద్ధముగండు: రెడి (Ready) | వడిగావంగి, గుండ్లుపట్టుకొని తొడలనుకొయ్యతాకునట్లు చేతులు నిడుపుగాయుండునట్లుపట్టినిల్పి ఛాతి ముందుకదిమి అవయవములు దృఢపర్చియుండుడు.

ఒకటి వన్ One } కుడిచేతిగుండు తొడవద్దనే యుండునటుల ఆచేయి అటులనే యుంచి రెండవచేయి కుడిభుజశిఖరము వద్దకు వచ్చునట్లు యెత్తియుండవలయును.

మార్పుడు: ఛేంజి (Change) } ఎత్తియున్నచేయి యథాస్థానమునకు దించుట, తొడస్థానమునందున్న చేయి యడమ భుజశిఖరమువద్దకుతెచ్చుట, యొక్కసారిగా చేయవలెను.

ఈప్రకారమాఱుసార్లుసంఖ్యాజ్ఞలను, మార్పుడుయనునాజ్ఞలను చెప్పుచూ పైప్రకారమేతీరుమారులుచేయించిపైరీతినేముగింపవలయును

రెండు టు Two } చేతులు నిడుపుగా భుజశిఖరముల సమానంతరమునకు తీసుకొనివచ్చి కుడిచేయటులనేయుంచి, యడమగుండు-కుడిభుజశిఖరముమీదికి తీసుకొనిరావలయును.

మార్పుడు ఛేంజి (Change) } ఎడమచేయి యథాస్థానమునకు తెచ్చి-కుడిచేతిగుండయడమభుజ శిఖరముమీదికి తీసుకొనిరావలెను.

ఇటుల పైప్రకారమాఱుసార్లు - తీరుమారులు జెప్పి ముగింపుడు.

మూడు: త్రి (Three) } చేతులనిడుపుగా తలపైకి తీసుకొనివెళ్ళి-కుడిచేయటులనేయుంచి-యడమ గుండు, కుడిచంక వద్దకు తీసుకొని వచ్చియుండవలెను

మార్పుడు: ఛేంజి(Change) పైరీతినితీరుమారు జేయుడు.

పైరీతినే 6 సార్లు తీరుమారుచేయించి-సిద్ధముగండు (రెడి) యను నాజ్ఞనిచ్చి - తొడలవద్దకు గుండ్లు రావేగమే-దింపుడు. డౌన్ (Down) ఆపుడు (హాల్టు Halt) ఆజ్ఞలిచ్చి (హా) నిలుపుడు.

2 వ పాఠము. 2 nd Lesson సెకెండ్ లెసన్.

బారుగుండ్లసాధకము.- Bar-bells exercise. బార్ బెల్సు ఎక్సర్‌సైజ్

తరగతిలో పొట్టివాండ్రు- ముందుపంక్తిగాను-మధ్యతరమువారు మధ్యపంక్తిగాను-పొడుగువాండ్రు వెనుకపంక్తిగానుయుండునటుల విభజించి-అనగా తరగతి యావత్తుయు-పొట్టిబాలుడు-మొదటయు పొడుగుబాలుడు చివరయు వచ్చునట్లుయేకపంక్తిలో నిలిపి తరగతి యావత్తుయు-ఒకటి హెచ్చుగలెక్కపజేసి- (నెంబరాప్) జేయించి-మూడుఖండములగ మనస్సునకు నాటురీతి విభజించి జెప్పి మొదటి ఖండమువారు పదియడుగులు ముందునకునడచి - నాలుగ

తిరిగి-రెండవ ఖండము సమానాంతరమునకు రావేగమే-ఆపి ముందునకు త్రిప్పి-రెండవఖండమువారిని 5 అడుగులు ముందునకు నడిపించి ఆపి-మూడవఖండము వారిని-కుడికి త్రిప్పి-రెండవఖండము సమానంతరమునకు నడిపించి యెదుటకు త్రిప్పి. యాపి, రెండుచేతులపొడవు (బోతారము డి స్టెన్సు) జేయించి నిలిపి బారుగుండ్లు రెండుచేతుల స్థానించి- ఎడమకాలు ముందు యుంచి గుండ్లుముందుంచుడు. (లెఫ్టు ఫుట్ ఫార్వర్డు) డౌన్ యువర్ బార్ బెల్సు అను నాజ్ఞనిచ్చి జేయించి హాల్టు (Halt) ఆగుడు ఆజ్ఞనిచ్చి-పక్కసారిగా యందరు శరీరమునకు అడ్డుగా-భూమిపై బారుగుండ్లనుంచి, లేచి నిలుచునట్లు జాగ్రతపర్చి చెప్పవలయును.

ఎడమకాలు ముందువేసి రెండుచేతుల 9 సార్లు చేయుడు.

లెఫ్టుఫుట్, ఫార్వర్డు, బోత్ హాండ్సు, రెడి. అప్, అండ్ డౌన్ 9 టైమ్సు

Leftfoot Forward both hands Ready up & Down 9 Times.

సిద్ధముగండు: రెడి Ready — ఎడమకాలు బారుగుండ్ల మధ్యభాగమున నానీనాననట్లు- ముందువేసి-వంచి-గుండ్లపక్క కొద్ది స్థలమొదిలిపట్టి-పిడికిలి దృఢపర్చి ఉండుడు.

ఒకటి వన్ One — రెండుచేతులమధ్యను 18 అం॥ పైగా యుండునటుల కొయ్యనుపట్టి-ఛాతివద్దకు, తెచ్చుటలో మోచేతులు వెనుకకదిమి, వెంటనే తలపైకి-నిడుపుగా తెచ్చి, రెప్పపాటాపి చూచుచుండవలయును.

దింపుడు: డౌన్ Down — తిరిగి ఛాతివద్దకు తెచ్చుటలో-మోచేతుల వెనుకకు పొడిచి, అప్పూపునసే-ముందుకువంగి క్రిందనాని, చేతులపట్టియే యుండవలెను.

ఈప్రకారమే రెండు మొ॥ తొమ్మిదివరకు సంఖ్యాజ్ఞలను దింపుడాజ్ఞలను క్రమముగజెప్పి పైరీతినే దింపుడు ఆజ్ఞపిమ్మట రెప్పపాటాగి ఆగుడను (హాల్టు) నాజ్ఞనిచ్చి నిలుపవలయును.

కుడికాలు ముందువేసీ పైసాధకమే

రైట్ ఫూట్ ఫార్వర్డు, సేమ్, యక్సర్ సైజ్

(Right Foot Forward Same Exercise)

సిద్ధముగండు రెడి Ready — కుడికాలుముందునకువేసి, పైరీతిని పట్టియుండుడు. [పైరీతినే సంఖ్యాజ్ఞలను దింపుడు ఆజ్ఞలు మొదలైనవి]

పాదములిరుప్రక్కలకు యస్ట్రైడ్ Astride — కాళ్ళమధ్య 24 అం॥ యుండునటుల-ఎడమకాలావైపునకును కుడికాలావైపునకు- వేయుడు

సిద్ధముగండు రెడి Ready — గుండ్లుదాపున బారుకొయ్యపట్టి నెమ్మదిగా తలపైకి యెత్తి వడిజడిములు లేకుండ మెడగుళ్ళమీదను భుజశిరములమీదనానినడుము వెనుకకవిరిచియుండవలెను.

ఒకటి వన్ (One) — నెమ్మదిగా తలపైకి చేతులు నిడుపుగనెత్తి రెండుపాదములమీద యెడమచేతి వైపునకుతిరిగి, మోచేతులు వీపువైపునకు పొడిచినట్లు పిడికిళ్లు ఛాతీ ప్రక్కలకదిమి, బారుకొయ్య మధ్యభాగము యెడమభాగమున వ్రేలాడునట్లు క్రిందకు దింపివచ్చినదారినే పైకియెత్తి చేతులునిడుపైనపిమ్మట ముందురీతినే భుజశిరములనాని, నడుము వెనుకకు విరచినిలుచునది.

మార్పుడు చేంజి Change — పాదములమీద జాగరూకతతో కుడికి తిరిగి, కుడికాలిబొటనవ్రేలివద్ద బారు పైరీతినాని, క్రమముగా ఛాతి తలపై ప్రదేశము, మెడ, భుజశిరములకు, తెచ్చియుండవలెను.

ఇటుల వడిజడిములు లేకుండ ఒకటి (మార్పుడు) లేదని 6 వరకు ప్రతిసంఖ్యను చెప్పి-దింపుడు (డౌన్) ఆజ్ఞనిచ్చి పాదములమీద అందరు ఒక్కసారిగా ముందునకుతిరిగి పైక్రమమునను ఆయాస్థానములకు బారునచ్చునట్లును, క్రిందకు దింపునట్లును, జాగ్రతపర్చవలెను.

కాళ్లగుండా పై నెలవ్రచంద్రిక 6 సార్లు విసురు

Through the legs over the head throw half circles 6 times.

త్రూ ది లెగ్సు, ఓవర్ ది హెడ్, త్రో, హాఫ్ సర్కిల్సు సిక్సుటైమ్సు.

సిద్ధముగండు రెడి Ready — అందరు పక్కసారిగావంగి, ఛాతివెడల్పు చేతులమధ్యయుండునటుల, బారుకొయ్యపట్టుకొని యెడమచేయి కాళ్లమధ్యకును కుడిచేయి ముందునకు వచ్చునట్లు దేహమునకు నిలువుగా భూమి సమానాంతరమునపట్టుడు.

ఒకటి వన్ One — కాళ్లమధ్యనుండి వెనుకకుపావి యావడినే లేచి, తలమీదకు చేతులు నిడుపుగాను ఎడమచేయి వెనుకకు కుడిచేయి తలసమానాంతరమునకు రావేగమే విసిరియుబట్టి యాపవలయును.

మార్పుడు ఛేంజి Change — ఎడమచేయి యెడమవైపునయుండి ముందునకు కుడిచేయి కుడినుండియే, వెనుకకువచ్చునట్లుమార్చి వెంటనే వచ్చినదారినే యధాస్థానమున తెచ్చి ఆపవలయును.

❀ ఈప్రకారము మూడుసార్లు - సంఖ్య చెప్పినప్పుడెల్ల. కాని సర్వక తలపైకిపోనిచ్చుచు, మార్పు చెప్పినప్పుడు చేతులు తలపైనుంచి కాళ్ల మధ్యకు రానిచ్చుచూ, వడిజడిమలు లేకుండ ఆకాశముపైనకగాని, భూమిపైపునకుగాని, సాధకము వడిగా వచ్చినప్పుడెల్ల తలక్రిందైపోకుండ కాళ్లూనిపట్టియుండి చేయునటుల నట్లు పరచి ముగింపవలెను

కుడినుండి, ఎడమకు సగంవ్రిసురుడు.	from right to left
ఫ్రం రైట్-టు లెఫ్ట్ త్రో ఆఫ్ సర్కిల్స	throw a half circles

సిద్ధముగండు రెడి Ready	పట్టుకొయ్య పైనతనే బట్టి కుడిచేయి కుడివెనుకకు ఎడమచేయి కుడికాలి చిటికిన వ్రేలువద్దకు వచ్చునట్లు

ప్రక్కగా భూమి సమానాంతరమున పట్టి యుండుము.

ఒకటి వన్ One	కుడిచిటికిన వ్రేలువద్దనుండి ఎడమచెవిమీదుగా ఎడమవైపునకు చేతులు నిడుపుగా విసురుచు లేచి కుడిచేయి యెడమ

చేతి సమానాంతరమునకు రావేగమే చేతులనొక్కి ఆపి ఉండుము

మార్పుడు చేంజి Change	అచ్చటనే-కుడిచేయి కుడిచెవిమీదుగా వెనుకకును, ఎడమచేయి కుడిచెవి సమానాంతరమునకు వచ్చునట్లు

కుడిప్రక్కకు మార్చి ఆపియుండవలయును.

రెండు టు Two	అచ్చటనుండి అర్ధచంద్రాకృతిగా నడుమువద్దనుండి శరీర పైభాగమునుంచి ఎడమపాదమునకు సరిగా ఎడమకు ఆచేయి

పోనిచ్చి కుడిచేయి యెడమచిటికిన వ్రేలు సమానాంతరమునకు రావేగమే-యాపి అప్రాపుననే వచ్చిన దారినే మరల పోనిచ్చి ఎడమచేయి కుడిచెవి సమానాంతరమునకు రావేగమే యాపియుండవలెను.

❀ పైప్రకారమే మార్పుడు (చేంజి) అనునాజ్ఞనిచ్చి తలపైననే యెడమచేయి యెడమచెవిమీదుగా ఎడమవైపునకును కుడిచేయి యెడమచెవి సమానాంతరమునకును వచ్చినతోడనే (త్రీ) మూడు అను నాజ్ఞనిచ్చి యెడమచేయి కుడికాలి చిటికిన వ్రేలువద్దకు నావడముతోడనే వచ్చినదారినే పైకిపోనిచ్చి ఆపియుండవలయును.

❀ ఈప్రకారము మూడుసార్లు పైనుండి క్రిందకు క్రిందనుండి పైకిని సంఖ్యార్థముల్లెక్కలు చేయుచు మార్పుడు ఆజ్ఞను తలపైననే నక్క ప్రక్కనుండి రెండవప్రక్కకు తీసుమారుగా మార్చుచు-చేయించి దింపుడు (డౌన్) ఆజ్ఞనిచ్చి క్రిందకుతెచ్చి శరీరమునకు అడ్డముగా

వచ్చియుండగా, ముగింపుడు (హాల్టు) ఆజ్ఞనిచ్చి బాహువులు క్రిందయుంచి గంభీరముగా పుంజలుపున (పా) నిలుచునట్లు జాగ్రత పర్చవలెను.

3వ పాఠము 3ర్డు లెసన్ 3rd Lesson

విద్యార్థులను తరగతులుగాను తగినంతదూరమున నిల్చునట్లు వారిని విభజించి నిల్పి, ఎడమకాలు ముందువేయించి బరువెల్ల ముందుంచి యధాస్థానమున (గం) నిల్పి యేకాలుగాని ముందునకు వేయునపుడు బాగుమధ్యగా వేయవలయును అని చెప్పి వానికి తగిన ఆజ్ఞలనొసగి అటుల అలవర్చవలెను

ఎడమకాలు ముందువేసి మూడుదిక్కుల తొమ్మిదిసార్లు జేయుట. సిద్ధముగండు
లెఫ్టుఫుట్ ఫార్వర్డు అండ్ ఫుట్ రికవర్ త్రీసైడ్సు నైన్‌టైమ్సు రెడి
Left foot Forward and Foot Recover 3 Sides 9 Times Ready-
కుడిదిక్కునకు కొంచెముగా మడిమలమీద తిరిగి ఛాతి తిప్పకుండ కాళ్లు సరిగా ఎడమకాలు ముందునుంచి బాహువులు దాపున బట్టి సిద్ధముగండు

ఒకటి వన్ One	చేతులు వంచకయే నాభివద్ద బిగియబట్టి-చే|| నిడుపుగా పైకెత్తుటలోనే కాలు వెనుక కాలికి కలిపి నిలువవలెను
ముందునకు వేయి ఫార్వర్డు Forward	మరల యెడమకాలు యధాప్రకారము ముందునకు వేయవలయును.
దింపుడు డౌన్ Down	చేతులు మాత్రము వంచకయే నాభి పైభాగమునుంచి నెమ్మదిగా యధాస్థానమునకు దింపవలయును.

రెండు, టు Tow—........— పైవన్ ఆజ్ఞరీతిననే యొత్తి దింపవలెను

కాలు ముందునకు వేయుడు ఫార్వర్డు Forward	పైరీతినే	దింపుడు డౌన్ Down	పైప్రకారమే

మూడు త్రీ Three అందరొక్కసారిగా పై సంఖ్యాజ్ఞరీతియే ఎడమకాలు వేయుట, ఫార్వర్డు Forward ఎడమకాలు ముందునకు వే||

కుడికి తిరుగుడు రైట్ పేస్ Rightface	మడిమ కదలకుండ పంజాలెత్తి కుడిదిక్కునకు ఒకరొక్కసారి తిరుగవలయును.
దింపుడు డౌన్ Down	కాళ్ళ బొటనవ్రేలకు బరువొత్తకుండ నడుమువద్దనుండి వంగి నెమ్మదిగా దింపుడు.
నాలుగు ఫోర్ Four	ముందు వెనుకలకు తూలిరాక-నాభిపట్టు సడలనీక-చేతులు వంగిపోక-యుండునటుల-యేకయూపున యెత్తవలెను

దింపుడు డౌన్ Down వెళ్ళినదారినే వచ్చి-దింపునది.

[illegible]

దింపుడు } పైరీతినే-కుడిబొటనవ్రేలు [illegible]
డౌన్ Down } తాకునట్లు నెమ్మదిగా దింపు[illegible]

ఆరు } పైరీతినే చేతులెత్తుచూ-ఎత్తుటలో [illegible]
సిక్సు Six } తో చేర్చి నిలుచునది.

ఎడమపాదము ముందునకు వేయుడు } ఎడమ పాదము[illegible]
లెఫ్టుఫూట్ ఫార్వర్డు Left foot forward } ము ముందునకు వేయును.

దింపుడు } పైరీతినే బారు మధ్యభాగము-బొటనవ్రేలు తాకునట్లు
డౌన్ Down } నెమ్మదిగా దింపవలయును.

ఏడు } పైరీతినే | ఎడమకాలు ముందునకు వేయుడు } పైరీతి
సెవెన్ Seven } ఎత్తునది | Left foot forward లెఫ్ట్ ఫార్వర్డు } యే.

కుడికితిరుగుడు } మడిమలమీద కుడివైపునకు తిరుగునది.
రైట్ ఫేస్ Right face }

దింపుడు, డౌన్ (Down ——— బొటనవ్రేళ్లు తాకునట్లు దింపునది.

ఎనిమిది—యైట్—Eight—.................. పైరీతినెత్తుడు

కుడికితిరుగుడు రైట్ ఫేస్ Rightface కుడిదిక్కునకు తిరుగునది.

దింపుడు, డౌన్ Down—.............. పైరీతిని దించునది.

తొమ్మిది, నైన్ Nine—.................. పైరీతినెత్తునది.

రైట్ ఫూట్ ఫార్వర్డు Rightfootforward కుడికాలు ముందునకు వే[illegible]

దింపుడు, డౌన్ Down—............ నెమ్మదిగానే దింపునది.

ఆగుడు హాల్టు—Halt——— బెల్సువదలినచ్చి, (హా) నిలుచునది.

కుడికాలువేయించి అప్రదక్షిణముగ నయిరీతినే-కుడికి [illegible] మరియు యెడమకు కుడియనిమార్చి చెప్పుచూ 9 [illegible] లు గుదిక్కుల త్రిప్పిచేయించి ముగించునది.

ఇదియే అష్టదిక్కులకు అప్ టరన్ మీద జేయింపుడు.

[illegible] పాఠము తరగతియానట్లు, ఎటుపా[illegible] దూరము ప్రతివిద్యార్థిసందునను యుండునటుల [illegible] దృష్టిగోచరమగునట్లు నిలిచి, [illegible] గంభీరముగ [illegible]

[illegible]

5 th Lesson—౫ వ పాఠము—ఫిఫ్తులెసన్—బారుగుండ్ల ద్వంద సాధకము.

Bar-bells dual exercise బార్ బెల్సుడ్యుయల్ యక్సర్ సైజ్.

మొదటి యభ్యాసము 1st practice ఫస్టుప్రాక్టీస్

ప్రతి అభ్యాసకుని నడుమను యటుచూచినను చేతెడు దూరము యుండునటుల (ఆరమ్ డిస్టెన్సు) జేయించి బేసిసంఖ్యలు సరిసంఖ్యల కెదురగునటుల ముఖాముఖి (ఫేస్టుఫేస్) అనిగాని, బేసిపంక్తులు సరిపంక్తుల కెదురగునటుల వలయాకృతిగా గాని, త్రిప్పి యీసాధకముల జెప్పవలయును.

సిద్ధముగండు (రెడి) Ready } రెండుగుండ్ల రెండుచేతుల బంతులవలె బట్టి, తొడల కడ్డముగ (బారు) పట్టుకొయ్య యుండునటుల చేతుల నిడువుగ యుంచి యుండుడు.

హెచ్చరిక ఆజ్ఞ కాషన్ Caution	బారుగుండు భుజము లంటుబట్టును. షోల్డర్ బెల్సు (Shoulder - bells)
కుడికి—...... రైట్—(Right)	కుడి అంచేతిని బట్టియున్న గుండును, ఆచేతిని నిడుపుగానే యుంచి, ఆతొడదాపున బట్టియుంచి యెడమచేతనున్న గుండును కుడిభుజముపైకితెచ్చిపట్టియుండుడు.
ఎడమకు— లెఫ్టు—(Left)	ఎడమ అంచేతిని యున్న గుండును ఎడమ తొడ దాపునకు దెచ్చి కుడిచేతి గుండును యెడమ భుజముపైకి తీసుకొనివచ్చి పట్టియుండవలయును.

☞ ఇటుల కుడికి యెడమకు (రైట్—లెఫ్టు) అని కొన్ని పర్యాయములు చెప్పి సిద్ధముగండు (రెడి) అను ఆజ్ఞ నిచ్చి పైనచెప్పిన ప్రకారము తొడల కడ్డముగ పట్టించి నిలుప వలయును.

బారును కుడిభుజమూనుడు. రైట్ షోల్డర్ బార్. Right shoulder-bar	ఎడమచేతనున్న బారుగుండు కుడిభుజ శిఖరముపైకి తెచ్చి కుడిచేతనున్న గుండువిడిచి బారు భుజము నానించి అచే యాంతొడను జేర్చునది.
ద్వంద్వసాధకమునకు సిద్ధముగండు. రెడిఫర్ డ్యుయల్ యక్సర్ సైజ్. Ready for dual exercise.	ముందాము నగ యుంచు ప్రతివిద్యార్థి యెడమ చేయి చాచి యెదుట భుజశిఖరము వద్దనున్న గుండు దాపు బారును బట్టి, తమ తొడ దాపునకు తెచ్చి పట్టియుంచవలయును.

ఒకటి- .... వన్-(One) | రెండుచేతులు ఆయా పక్కలకు నిడుపుగా బోనిచ్చి అర్ధచంద్రాకృతిని తలపైకి నిడుపుగా తేవలయును.

డింపుము- డౌను Down | రెండు చేతుల పైన నిడుపుగా చేర్పించి గుంజ భాగముగా తాకించి ముక్కుకు సూటిగా క్రిందకు దింపించి యథాస్థానమున తదాకృతిని బట్టించి యుంచునది.

మార్పుడు చేంజ్ Change | పై దానికి వెలితిక్రమముగా లోనుండి ఎత్తించి పైనుండి అర్ధచంద్రాకృతిగా దింపునది.

ఇటుల ఒక్కొక్క సంఖ్య హెచ్చించుచు అనుసార్లను, ప్రతిసంఖ్యకు (మార్పుడు) ఆజ్ఞ అనుసార్లను చెప్పి, క్రమప్రకారము ముగించునది.

రెండు టూ Two | బేసి సంఖ్యలు కుడికాలును, సరిసంఖ్యలు యెడమకాలును, ముందుకి 50 అంగుళములపైకి వేసి, అప్పైపునకు ఛాతిత్రిప్పి అప్పైపు బాహువుల్ను నిడుపుగా తలపైకితెచ్చి, చూచుచుండవలెను.

మార్పుడు చేంజ్ Change | వేసియున్నకాలు యప్పటివలె నిల్పుకొని, యెగువనున్న చేతులు దించి దిగువనున్న చేతులు నిడుపుగా పైకి యెత్తుటలోనే అప్పైపుకాళ్లు అప్రక్కలకు వేసిచూచుచుండవలయును.

☞ ఇటుల రెండు-మార్పునని కొన్ని పర్యాయములు చెప్పి-అపుడు (హాల్టు-Halt) ఆజ్ఞ నివ్వడముతోడనే ఆయాప్రక్క కాళ్ళను ఒక్కసరిగా చేర్చి-(గం-పా) నిలుచునది.

సిద్ధముగండు. రెడి [Ready] | ఎవరెదుటనున్న బారుబెల్సు వారి కుడిచేతంబూని పైన చెప్పిన ప్రకారము ఉభయులు రెంటినిం బట్టి సిద్ధముగండు.

ఇరుప్రక్కలఎత్తి దింపుడు, అప్ & డౌను ఔట్‌వర్డ్సు [Up & down out words]

ఒకటి వన్ One | ఉభయములు ఆయాచేతు లాయాప్రక్క అర్ధచంద్రాకృతిగా యెత్తి తెచ్చి-తలపైన నిడుపుగా-నెమ్మదిగా గుంజ్లను కలిపి మూచి-అప్పారినే-వెనుకకుదించి- యథాస్థానమున ఆపవలయును.

ఈ ప్రకార మొక్కొకటి హెచ్చించుచు అనుసార్లు చెప్పి ముగించునది.

అప్ అండ్ డౌన్ ఇన్‌వర్డ్స్. లోనుండియెత్తి దింపుడు. (కాషన్)

వన్ One ఒకటి | ఉభయములు తొడలవద్ద చేర్చి-నెమ్మదిగా నాభిమీదుగా త్రిప్పిగా ముక్కుకు సూటిగా పైకి యెత్తి-తల మీదనే చేతుల సమా... ము నాభి-అవతలనుండి ... కలిపి-

నెమ్మదిగా ముక్కుకు సూటిగా ఛాతీమధ్యగా-నాభిదిగువగా పోనిచ్చి చేతులుక్రింద నిడుపైన తొడనే విడదీసి యథాస్థానమునపట్టియుండును.

☞ ఈ ప్రకారము పైగతి నాలుగుసార్లు చెప్పి ముగించునది.

కంబైండు ప్రాక్టీస్ [Combined Practice] మిశ్రిత సాధకము.

ఒకటి వన్ One | ఆయా ప్రక్కలనుండి నెమ్మదిగా యెత్తి తలపైన కలిపి లోపల నుండి నాభిమీదుగా దింపి-తిరిగి యాదారినే నాభిమీదుగా నెత్తి-ఆయాప్రక్కలయథాస్థానముల ఆపియుండవలయును.

☞ ఉపాధ్యాయులు పైప్రకారమెన్నుచూ (కోరినన్నిసార్లు చెప్పి) క్లాసు విడిచి ఒలిమినిబట్టిచెప్పి క్లాసును క్రమప్రకారము విడుచునది.

శ్రీ రామచంద్ర, బోధకం కొరకు అనూతానస్పష్ట, కమలాపస్థితా।
ధారాళంబుగ, నీకృతిసారమతిని వెలయునట్లు ననకూర్పగదే ॥
పెద్దలారసాధు విద్యార్థులార, రామాపన్నలారసుజనవర్యులార
పూని దీనిచేయు భువనరక్షకుడిప్పు శాంతబుద్ధిమీకు సదయుడగుచు.

1 పూర్వము దేవాంశ సంభూతులని పూజించు జితకాయులగు దేవతులకు సేనానాయకుడగు కుమారస్వామికి పరమేశ్వరుడు కరలీ యను నిసాధకము నేర్పినట్లును, పూర్వకాలమున గదా సాధకము ని ఆర్యులచే ప్రేరేపింపబడి-పెక్కండ్రు నేర్చినట్లును, పిమ్మట బలరామాది సర్వజ్ఞుల, గురువులుగా యేరి-చేరి పెక్కు వత్సరములు, శ్రమజేసి, నిపుణులై, గజసింహశార్దూలాదుల మస్తకంబుల బద్దలుజేయు నేర్పున, ఘోరయుద్ధంబుల సారమేయంబుల మధ్యసాహసా జగతిపన విహరించు గరిమంబును శత్రుసేనల జీల్చి చెండాడు సాహసోత్సాహంబులను గల్గి, జయంబుచేకొనినట్లును, తరువాత కరోలా యని మన పెద్దలచే వాడకొనబడు ముఖ్యసాధకమై, భుజముల విక్రమంబుల బడసియు, దీని పరిచిత వదలక నిత్యసాధకంబున యకాలమరణ, రోగాదిష్టము లేకుండ సుఖసంపన్నులై, చిరకాలజీవులై, యశోకాములైయుండినట్లును, మన పూర్వులు వ్రాసిన గ్రంథముల చెప్పియున్నారు. ఏమను మెన్నియిక్కట్లు వచ్చినను యామహనీయసాధన నిత్యపరిచిత చేతనే దృఢకాయుడనై యుంటినను నమ్మకముచే నిత్య

ప్రాజ చేయుచుండును. (Harrison & Alexander, హారిజన్, అలగ్జాండరు మొదలగు యిప్పటి హూణగ్రంథకర్తలును, మగథ దేశమందు యీసాధకము యెక్కువగా యుండియున్నను, తద్దేశ రాజగురువు చెప్పియున్న సాధన గ్రంథముల గూడ ముగ్గర్ల Indianclubs సాధకంబే గాని గదాసాధకంబు Native club దొరికి యుండలేదు. వారి మహనీయ సాధకంబు నేలమరచిరని విచారించి అఖండ గౌతమీ తీరవాసుడనగు నాకై విడవిరని సంతసించి వ్రాయం దొడంగితిని.

2 నేటివ్ క్లబ్ అనగా మన పూర్వులు గద యనివాడుకొను ఖర్గోలా. ఇది వారివారి నాభివరకు సమముగాయుండు పొడవును కలిగి, దానిసిఖరమున, నునుపై, నిమ్మపండువలెనుండు కాయను గలిగి దాని దిగువనయుండు కంఠము రెండుచేతుల పట్టుటకు చాలియుండు వైశాల్యమును, బొటనచూపుడువ్రేళ్ళు కలయునంత సన్నమును గలదై అచ్చటనుండి క్రమముగ లావు హెచ్చుచు, సారకాయవలె రెండువంతుల పొడవునకు వచ్చుసరికి పూర్తిగాహెచ్చి, అచ్చటనుండి తత్తిన్నావంతు, యుదారముగ తగ్గుచు, భూమిపై నిల్చునటుల గుండ్రమై సమానాంతరము గల్గియుండు స్థానమును గలిగి, నున్నగ నుండవగు. దీనికి విప్పకర్ర, బిళ్లకర్రలును, చేవయు, చమురుగల యితరబలువుగల కర్రలును యుండదగు. ఇది 18 పౌనులు మొ॥ 36వరకు యుండవలయును. అభ్యాసకులయొక్క బలిమియు చేవయు స్థూలసూక్ష్మములు బట్టి యింకుల పద్ధతుల క్రమముగ యన్నియు నేర్పి యుండంగ దగు. అందుల తమ శరీరములకు, అవయవములకు యెక్కువమేలు గలుగ జేయునవి యెన్ని, యెల్లప్పుడు జేయుండు పిల్లలకు పెద్దలకు బోధింపవలయును.

3 ఈ గదాసాధకము 12 సం॥ మొ॥ 60 సం॥ వరకును నిత్యకృత్యముగ సల్పు సత్వవంతునకు అకాల మరణ భయముండదు. ఉదయ సాయంకాలము లర ఘడియ చొప్పునగాని, దినమునకు ఘడియ చొప్పునగాని, నిత్యకృత్యముగ జరుపుచు ఉదయ సాధనాంతరమున స్నానమును, సాయంతన సాధనాంతరమున క్షీరపానమును, జేయు జీతకానికి మనస్సు స్వాధీనమై ఆరోగ్యమును ఆత్మపరిశుద్ధతయు గలిగి, నిర్మలజీవియై బ్రతుకగాంచు. స్థిరదేహ దారుఢ్యంబు చేకూరగాంచు.

4 పాఠశాలల యందు ఖురలీ సాధకమును యేర్పాటుచేసి, నిత్యము, ప్రతితరగతిని 5 నిముషముల చొప్పున ఆయాతరగతుల యుపాధ్యాయుల సన్నిధిని జేయించు చుండుట బహువిధముల యుపయుక్తమై యుండును. తరగతి వారీగా 50 గద లుండిన పక్షమున వారి వారి బలోన్నతులబట్టి తగిన వానిని జేర్చి జేయుట యుపయుక్తమై యుండును. వానిని జిమ్నాజియమ్‌లో నొకస్టాండు నిర్మించి అందుల పైజువారీగా నెంబర్లువేసి. తరగతి యమర్చి యుంచవలయును.

5 తగిన వైశాల్యమైన స్థానముయొక్క మధ్యభాగమునక్లాసు రెండు తరగతులుగా, మధ్య రెండుబారలుండు నట్లు, నిల్చి ప్రతివిద్యార్థినడుమను యెటు చూచినను రెండుబారలుండున ట్లేర్పర్చి జెప్పనది.

గదాసాధకము. Native club exercise నేటివ్ క్లబ్ యక్సర్ సైజ్.

సిద్ధముగిండు. రెడి Ready	పాదముల సందున 12 అంగుళములు వైశాల్య ముండునటుల కాళ్ళు బిగదన్ని నిల్చి శరీరము యావత్తుయు

దృఢపర్చి, చేతుల నిడుపుగాచాచి, పట్టుభూమినాని చిటికెన వ్రేళ్లు పై వైపునకు, బొటమనవ్రేళ్లు మీదవైపునకునుయుండునటుల యున్న, వక చేతికి రెండవదివెతిరిక్తముగా యుండునటులయు రెండుచేతుల బూని పుంకించి యెడమనుండి పైకెత్తి మట్టాకాశమువైపున కుండు నటుల జేతుల నిడుపుగా పట్టియుండవలయును.

మొదటిఅభ్యాసము. ఫస్టుప్రాక్టీస్. 1 st Practice.

ఒకటి. వన్ One.	పైన- రెడికి యెత్తిన దారినే సన్నగా దింపుచూ తిరిగి, ఆదారినే యెత్తి, కనురెప్పపాటాపుచు, ఆదారినే దింపి, అందరు కలయువరకు ఆపి. అందరు నక్కసారిగా యెత్తుచూ,

మరబొమ్మల తీరున వడి జడవలు లేకుండ, పూపిరి పట్టుస పుంకించి, తిరిగి వక్కరు జేయుచుంటిరాయని జూపరు లెల్లను నివ్వెరబడునట్లు చిత్రప్రతిమలు భాతిని జేయుచుండవలయును.

మార్పుడు చేంజి. Change.	కుడిపిడికిలి క్రిందను, యెడమది పైనను యుండునట్లు పై రీతి నేబట్టి, కుడినుండి పైకెత్తుచూ పై రీతినే జేసిముగించు నది.
కలిపి జేయుసాధకము. కంబైండ్ ప్రాక్టీస్ (Combined practice.)	కుడినుంచియెత్తి, చేతుల నిడుపున కనురెప్పపాటాపి, పైకి నిడుపుగా చేతులు గదయు, గలపిన నిడుపుగా [illegible]

వెంటనే చేతులు యెదుటకు నిడుపుగా రావేగమే, యెడమనుంచి భూమిపై దింపుట, యెడమనుంచి యెత్తికుడికిదింపుచు రావలయును.

రెండవఅభ్యాసము. సెకండ్‌ప్రాక్టీస్. 2nd Practice

ఒకటి. వన్. One. మొదటి అభ్యాసములో తీరున కుడిప్రక్కనుంచి యెత్తి, నిడుపుగా చేతులు ముందునకు చాచి, అచటనుండియే చేతులు, గదయు నిడుపుగా పైకిపొడిచి, యెత్తి, అచ్చటనుండి తటాలున. నాభివద్దకు పిడికిళ్లు వచ్చునట్లును, ముక్కునకుసూటిగా గద నిల్చునట్లు బిగియబట్టి, ఛాతియు ముందు విరచి, ముందునకు చూపు నిల్పి యుండవలెను.

మార్పుడు చేంజి Change. ఎడమప్రక్కనుండియెత్తి, పైరీతినే, ఆకాశమువైపునకుపొడిచి, నాభివద్దకు పిడికిళ్లురాగ, ఎడమనుంచి దిగవిడుచు చుండవలయును.

ఇట్లుల వన్– యనునపుడెల్ల కుడినుంచియు, టు–యనునపుడెల్ల ఎడమనుంచియు యెత్తి, పొడిచి, దింపి, వాల్చుచూ రావలయును. అభ్యాసకులు లెక్కింపవలయును. ఉపాధ్యాయులు గద భూమినాని యుండుతరిని, ఆగుడు ఆజ్ఞ నివ్వవలయును. గదపడకుండ నెమ్మదిగా ముందు మూరెడు దూరమున నాని (హా–గం)నిల్పి యుండవలయును.

మూడవఅభ్యాసము. తర్డుప్రాక్టీస్. 3 r1 practice.

ఒకటి. వన్. one. చేతులు, గద మోపయందు రీతింజాచి, మొదటి అభ్యాసము రీతినే బూని, తిలకించి, చేతు లెద్దాస్థానమున నేయుండురీతిని అడుగుపీఠముపై కొని, ఆకాశమువైపు కుండునట్లును యెత్తి, వెంటనే పిడికిళ్లు నాభిదిగువకు వచ్చురీతిని, గద అడుగు, ముక్కు దాపునకు వచ్చునట్లులు, నరముల దృఢ పరచి లాగుచుండవలయును. (అపుడు హాల్టు) ఆజ్ఞచే ఆపి. నాభిదిగువన పట్టియుండవలయును.

రెండుపీఠస్థానము కుడిమూపుపై నాని, వెంటనే చేతులు నిడుపుగా

టు Two నట్లు చేతులు ముందునకు నిడుపుగా యెత్తి, మెడముందునకు వంచి రెండుమూపులపైకి దొరలించి దెచ్చి, తలయెత్తి వంచి, తిరిగామూపుపై నానించి, రెండవమూపుపైకి తెచ్చుచూ [illegible]

లయును. అభ్యాసకులు మెడచెన్నసప్పుడెల్ల లెక్కించవలయునది. ఉపాధ్యాయులు, (టు) (చేంజ్) ఆజ్ఞల చెప్పుచూ పైరీతి నాపుదురు.

నాల్గవ అభ్యాసము ఫోర్తుప్రాక్టీస్. 4th practice

సిద్ధముగనుండు రెడీ ready పాదములమధ్య వంద్రెండంగుళముల దూరముండునట్లుల నిలిచి, పాదములమధ్య పట్టుసాగ ముందునటుల, భూమిపై గద నానునట్లు, పడుకబెట్టి, పట్టవలెను.

ఎత్తుట లిఫ్ట్ Lift శిఖరమును కుడిచేతక్రిందకి నొక్కుచూ, గుండ క్రిందరనోయి యెత్తుచూ, కాళ్లు బిగదన్ని, వృత్తిరితట్టున సమము ఎత్తుచూ దానితో కూడా చేతులనొక్కి, భూమి సమానాంతరముననే సడుము నిటారుగ పరచను యెత్తి. అపై శిఖరమును లేవనెత్తి, నాభివద్ద చేతుల బిగలాగిపట్టి యుండవలయును.

దింపుట డౌన్ Down ఎడమచేత శిఖరమును నొక్కిపట్టి, కుడిచేతి మొనను త్రోవముగ బట్టి నెమ్మదిగా వచ్చినరీతినే నెమ్మదిగా క్రిందకు దింపవలయును. ఇటుల చేతులు మార్చి పట్టుచు కొన్నిసార్లు జేసి, గద భూమినాని పై (రెడి–సిద్ధముగ డు) పకారము పట్టియుండనది.

పైకెత్తుడు. లిఫ్టప్. Lift up పైకెత్తుమననే నాభివరకు రావేగమే, గడమట్టు కొద్దిగా పైకిపోనిచ్చి, చేతులు, గదయు, కూడా తలపైకి నిడుపుగా పోనిచ్చి, తలయెత్తిచూచి, తటాలున పిడికిళ్ళు నాభిదిగువకు లాగి, ముక్కుకు సూటిగా యాపించి, (దింపుడు–డౌన్) ఆజ్ఞనిచ్చి, పైప్రకారము జేయించునది.

ఇటుల ఎడమప్రక్కకు కూడ యెత్తింపుచు, దింపించుచు రావలయును.

5వ అభ్యాసము .... ఫిఫ్త్ప్రాక్టీసు........5 th practice

సిద్ధము రెడి ready ఇరుచేతులందు గదబూని పైకెత్తి, మోచేతుల పైభాగము ప్రక్కనంటియే యుంచి, క్రిందిభాగము బందువలె యుంచు కట్లు బిగబట్టి, ముక్కుకు సూటిగా ఆపి పట్టి యుండవలెను.

హాఫ్‌షార్టుసర్కిల్‌బ్యాక్ (అర్ధ పొట్టి వక్రము). Half short circle back ఎడమభుజముపైగా వీపుపైపున గద వెనుకకు త్రోచి, కుడిచేత బిగలాగి, కుడిభుజముమీదుగా నాభిదాపునకు పిడికిళ్లువచ్చునట్లు బిగలాగి పట్టి యుండవలెనది

మార్పు ఛేంజి Change | కుడిభుజముపైగా తగవను, వెనుకకు త్రోచి, ఎడమచేతి వ్రేళ్లు తగిలాగి, ఎడమభుజము మీదుగా నాభిస్థానమునకు, వ్రేళ్లు కిందకు వచ్చునట్లు లాగియుంచునది. (ఇటుల తీరుమారుల ప్రకారము జేయించునది.)

వీపుపై పొట్టిచక్రము షార్టుసర్కిల్ బ్యాక్ Short circle back | పైరెడి తీరున ముక్కుకు సూటిగా పట్టియుంచి, ఎడమవైపునకు గదను వంచి, వీపు మీదుగా చక్రమును త్రిప్పి, కుడిచేతిమీదుగా ముక్కుకు సూటిగా, లాగిపట్టి యుండవలెను.

మార్పుడు-ఛేంజి-Change పైదానికి మార్పుగా చేయుచుండవలెను,

వీపుచక్రము బాక్ సర్కిల్. Back circle | ముక్కుకుసూటిగా పైకెత్తి, ఎడమచేతిమీదుగా గదను వెనుకకు పోనిచ్చి, మోచేతులు తలపైకి వచ్చునట్లెత్తి, వడిగా వీపున చుట్టితెచ్చి, యథాస్థానమునకు నాపి, తిరిగ దే ప్రకారము జేయుచుండునది.

పిమ్మట మార్పు చెప్పి, పైదానికి వ్యతిరిక్తముగ జేయించునది. ఇటుల-బాక్ సర్కిల్- ఛేంజి - అని కొన్ని పర్యాయములు చెప్పి ఇటుఅటు కలిపి చేయించి ముగించునది.

వెనుక పెద్దచక్రము బ్యాక్ బిగ్ సర్కిల్. Back big circle | చేతులు నిడుపుగా ముందునకు సాచి, సాచుటలోనే ఎడమవైపునకు గదశిఖరమును త్రోచి, త్రోచుటలో వీపుమీదుగా భుజశిఖరము లంటి పిడి క్రిందకు వచ్చుచుండిన, కుడివైపుగాలాగి, చేతులు నిడుపుగా తెచ్చుచూ, మార్పు-ఛేంజి- చెప్పిన తోడనే వ్యతిరిక్తముగా జేయుచుండునది.

వెనుకయుద్భుతచక్రము బాక్ గ్రాండ్ సర్కిల్ Back grand circle | ముక్కుకు సూటిగా పట్టియున్న గద నిడుపుగా తలపైకియెత్తి, అచటనుండియే వీపుపై విసిరి ఆవ్వాపున వడి పోనంత కాళ్లానిపట్టి అతి వేగముగ తలపైకి నిడుపుగా తెచ్చుచూ రావలయును.

ఇటుల కొన్ని చక్రములను-మార్పుచెప్పి కొన్నిచక్రములునూ ఇటుల టూ కొన్నిచక్రములును జేయించి, క్రమప్రకారము ముగించునది.

Native club exercise గదాసాధకము, నేటివ్ క్లబ్ యక్సర్సైజ్.

రెండవపాఠము. 2nd Lesson సెకండ్ లెసన్.

Ist Practice ఫస్టు ప్రాక్టీసు ప్రథమసాధకము

Native club exercise నేటివ్ క్లబ్ యక్సర్సైజ్-గదాసాధకము.

1st Practice ఫస్టు ప్రాక్టీస్ ప్రథమసాధకము.

సిద్ధము రెడీ Ready | శరీరమునకు మూరెడు దూరమున, గద భూమినాని, మోచేతులు ప్రక్క లంటియేయుంచి మేరువనుకుడిచేతను, కంఠము నెడమచేతను బట్టి, మెత్తడుపైకెత్తి, కుడికి పీఠస్థానమును కొద్దిగాపోనిచ్చి యెడమకు విసిరాయూపున పైకెత్తి కంఠస్థానమును రెండుచేతుల బిగయబట్టి, పాదము లాని ఉండునది.

ఫ్రంట్ రిస్టుసర్కిల్. ముందు రోచీచక్రము Front wrist circle | ఉపాధ్యాయు లీయాజ్ఞ లిచ్చి వెంటనే 1-2-3 మొ॥ సంఖ్య లభ్యాసకుల శక్తి ననుసరించి, నెమ్మదిగా చక్రము ముగియు వరకు, హెచ్చించుచు జెప్పుచుండి, వరియు తరిని (హాల్టు-ఆపుము) ఆజ్ఞచే భూమి నానించవలయును.

అభ్యాసకులు ప్రతిసంఖ్యార్థమునకు చేయి కదలకుండ మణికట్టు తిరుగునట్లు కుడికి పడనిచ్చి యెడమనుంచి చక్రాకారముగా మణికట్టు బలిమిచే నక్కక్క చక్రమును త్రిప్పుచు పైయాజ్ఞనకు కాచియుండవలయును.

మార్పుడు ఛేంజి Change | పైరీతిని మేరువనొక్క పైకెత్తి, ఎడమకు పడనిచ్చి, కుడికి చక్రాకారముగా లాగి పైరీతి ననుసరించి దానికి వ్యతిరిక్త దిక్కునకు చేయవలయును.

మోచేతిచక్రము యల్బొసర్కిల్ Elbow circle | ఇటులాజ్ఞ నిచ్చి ఉపాధ్యాయులు సంఖ్యాజ్ఞ యివ్వ ముతోడనే, మోచేతులు ప్రక్కలనుండి ముందునకు నడిగారానిచ్చి, ఆవ్వాపుననే కుడికి సిఖరమును పడద్రోచి, పాదములమీదుగాసిఖరమును, వక్షస్థలముమీదుగా మేరువయును, తిరుగునట్లును, రెండు మోచేతులు రొమ్మునకెదుట చక్రముల రీతి తిరుగునట్లును, త్రిప్పుచుండి, పిమ్మట ఉపాధ్యాయు లాజ్ఞనూనవలె.

చేతిచక్రము హాండుసర్కిల్ Hand circle | రెడినుండి చేతులు ముందునకు విసిరి, నిడుపుగు యూపున, ముక్కునకు సూటిగా మేరువ రానిచ్చి అచ్చట నుండి కుడికివాల్చి, చక్రాకారముగా యెడమనుంచి లాగుతరిని, చేతులు సాధ్యమైనంత నిడుపుగానే యుంచి, శరీరము తూలకుండనూనిపట్టి శ్వాసబిగపట్టికొన్న శిఖరము తోపాటుత్రిప్పుటా, దృష్టిచలింపకుండ ఉపాధ్యాయులాజ్ఞలనుసరించుచు దరొక్కసారి చేయుచుండు

పెద్దచక్రము. బిగ్ సర్కిల్. Big circle

రెండి నిల్చుండి, చేతులు నిడుపగు నట్లుండగా నొక్క సారి ఆకాశము వైపునకు పొడిచి అచ్చటనుండి పెద్దచక్రము రీతిని, చేతుల నిడుపుననే త్రిప్పుచూ, క్రిందివైపునకు గద వచ్చునపుడు, వీరముభూమికిగాని, క్రేళ్లకుగాని తగిలి పోని బోరయు కుండ, తలక్రిందుపడకుండ, కాళ్లు చేతులు బహుబింకమున పట్టియుండి, నాభిస్థానమ్మున యూపిరి బిగయబట్టి కడుజాగరూకతకలిగి జేయుచుండ వలయును ఉపాధ్యాయునిచేత గదబూని పక్కవారికి పోనిబోరయ కుండ(స్టెడి-బిగబట్టు)నాజ్ఞ తెలుపుచుయుచ్చు-హెచ్చరికకలుగ జేయు చుబహు సేప్పన సంఖ్యార్థ్యనిచ్చి. క్రమప్రకారము ముగించునది.

పక్కచక్రము సైడ్ సర్కిల్ Side circle

కుడి ప్రక్కగా పైకి గదను పొడిచి, కుడిభుజముమీదుగా గదను వడిగా కుడివైపున వెనుకకు విసిరి ఆ వడిని కుడికేల మణికము మీదుగా ముందుకు చేతులు బిగబట్టి, దానిని వెంటనే కుడిప్రక్కకు తెచ్చి ఆపుచూ, ప్రతి సంఖ్యార్థ్యకు పక్క ప్రక్క చక్రము త్రిప్పుచూ, ఆప్రక్కనే ఆపుచూ రావలయును. పైక్రమమున ఆపుచేయవలయును.

మార్పుడు చేంజి. Change.

ఎడమ ప్రక్కగా పైకి గదను పొడిచి, ఎడమ భుజము మీదుగా గదనుసారించి, వడిగా ఎడమవైపునకు విసిరి ఆవడిని ఎడమకేల మణికముమీదుగా తెచ్చి పైరీతినే ఎడమప్రక్క నాపుచు రావలయును.

ముందు వెనుక చక్రములు ఫ్రంట్ అండ్ బాక్ సర్కిల్ కంబైండ్ F.ont & !ack cicl s combined

ఎడమ చక్రమును విడిచి, తిరిగి గావడము తోడనే పైకిపొడిచి, యే వైపున ముందుకు విసరితో ఆవైపుననే వెనుకకు విసురుచు తిరిగి అప్రకారము ప్రతి సంఖ్యార్థ్యను జేయుచు, వడిబడినను లేకుండ, తూలిపోకుండ, జాగ్రతగా చేయుచుండునది. (పై క్రమమున ముగించునది.)

ఎడమకుడిచక్రములు లెఫ్ట్ అండ్ రైట్ సర్కిల్సు Le.. & right circles

ఎడమమూపు వైపుగా ఎడమచక్రమును, కుడిమూపు మీదుగా కుడిచక్రమును కలిపి చేయుచు ఏవైపు చక్రమునకు ఆవైపు [illegible] ఆయా చక్రములు [illegible] జాగరూకతతో జేయునది.


నలుపక్కచక్రములు ఫోర్ సైడెడు సర్కిల్సు Four Sided circls

ఎడమనుంచి వెనుకకు తిరిగి చక్రము చుట్టి తలపైగా వచ్చిన తోడనే, ఎడమనుంచి ముందుకు విసిరి ఆచక్రము చుట్టి వచ్చినతోడనే పైకిపొడిచి కుడిభుజముమీదుగా కుడివైపున చక్రము చుట్టి రావేగమే యెడమవైపున పైకిపొడిచి, ఎడమభుజముమీదుగా, ఎడమచక్రమును చుట్టుచు రావలయును. ఇటులనాల్గు చక్రములకలిపిజేసినతోడనే, ఒకటిగా లెక్కించుచు, క్రమప్రకారమాపుచేయుచుండునది.

వివిధచక్రములు. వేరియస్ సర్కిల్సు. Various circles.

కాళ్లమధ్య 18 అం॥ లుండునటుల కాళ్లు ప్రక్కలకు బిగతన్ని నిల్చి, ఛాతీవుంచు నడువిరచి తల వెనుకకు నిగిడ్చి... కుడినుంచివిసరి వీపుమీదుగా ఎడమవైపునుండి నాభివద్దకులాగినొక్క- ఎడమనుంచివిసరికుడిమీదుగా నాభివద్దకుతెచ్చినొక్క-యూపి వెంటనే కుడికై విసరి ఎడమకు, ఎడమకై విసరి, కుడికి తెచ్చుచు, ప్రతిచక్రమును సరి 6 అం॥ విడికిళ్ళు ముందునకు పోనిచ్చుచు, చేతులు ముందునకు నిడుపగువరకు చేయుచు, యచటనుండి, చేతులు నిడుపుననే పైకెత్తుచు తలపైన నిడుపుగా చేతులువచ్చువరకు క్రమముగ హెచ్చించుచు, తలచుట్టూ తిప్పుచు చేసి, అచటనుండి క్రమముగా తగ్గించుచు వెళ్ళిన దారినే వచ్చి, నాభి దిగువన చేతులానువరకు జేసి క్రమప్రకారము ముగించునది.

శ్రీమద్దేశూరిత్య పరినామక శ్రీమదేలూరి వంశజలధిసుధాకర శ్రీమ
ద్వసిష్ఠ-ధనసుబుషిగోత్ర-శృష్టికరణ కుంజ లక్ష్మీనృసింహ మంత్రో
పాసక-భక్తజనసిష్టాగరిష్ఠ బాపన్నత్యపరినామక బ్రహ్మసుదర్శన
బుచ్చిమాంబాపుత్ర-బలరామహంతి వెంకటాచలశాస్త్ర విబుధ
జనత్రాణ-శ్రీరామమంత్రపారీణ శ్రీరామచంద్రరాయ
ప్రణీతంబైనశ్రీవ్యాయామశాస్త్రంబునందలి-డంబెల్సు
బారుబెల్సు సాధకంబులును-ముగ్దరభారో
లాలసాముగరిడీలుగల, సాధనసామగ్రిం
గలిగిపెక్కండ్రొక్కతరినాచరించు ఖా॥



క. శ్రీ రామచంద్ర త్రిజగత్కారణ । భూతావశిష్ట - కౌసల్యా ప్రకాశా ।
ఘోరాకారంబుగ నీకృతి సారమతిగ । వెలయునట్లు సమకూర్పఁగదే.
గీ. శ్రీరామచంద్ర కరుణా వారిధి కన్యా । కళత్ర వాంఛిత ఫలదా
పారుల బాలుర ప్రోవర, దారదమని తోఁచె లేమిదాటించి దయన్.
గీ. బాలులారమీరు పద్మాక్షు కరుణచే । లేమిగీము వెల్ల లెక్కగొనక
దాటుబాట్ల నేర్చి, ధరసౌఖ్య దాయులై పరమపురుషు కరుణ బ్రబలుగాత.

Leaping exercise. దాట్లసాధకము.

1 కాసెకట్టి నడిచుట్టుబిగించి మిట్టపల్లములేని సమానాంతర స్థలమున, శీతల మృదు ప్రదేశంబున, అలవాటొనర్చుట శ్రేయస్కరమును, సుకరమునై యుండును.

2 ఇది మిగుల చురుకుతనమును కలిగించును, సకలావయవములకు, శ్వాసనాడులకు దృఢత్వము నొసంగు రమ్యమైన సాధకము.

3 యుద్ధములయందును, కోటముట్టడి మొ॥ దుర్గములదాటుట యందును ఎత్తుప్రదేశముల స్వాధీన పఱచుకొనుటయందును, ప్రులి మొదలగు క్రూరమృగముల బారిపడక వాటిని ఖండించుట యందును, నదులు, కాల్వలు, పొదలు మొ॥ మిట్టపల్లములు; ముళ్లు, కంచెలు, గట్లు: పుట్టలు, సుకరముగ దాటి గమ్యస్థానముచేరుటయందును, యుపయుక్తమైన దివ్యసాధకము.

4 గంతులువేయుట తప్పని యెంచి మనపూర్వులు మానుకొనుటచే, మిగుల యుక్తమగు విద్యయందు, తత్పూర్వులు పూర్ణులని చెప్పుటకైనను నోరాడకున్నది. ఏవిద్యనైనను నేర్చుకొనుటకు సమయము చిక్కినదిగాన జాగుచేయక సాధారణముగజూడక జాగరూకతతో నేర్చి మేలొందెదరుగాత.

5. దాట్లు నేర్పుండని వ్రాయుట లాభమెట్లుండినను, ఇప్పటిస్థితిని బట్టి డంబముగ దోచు మనవారలకు, కాలయాపనమని దోచునను సందేహము ఏడమి మిక్కిలి సౌకుమార్యము గలిగి, నడచుటయే శ్రమయని దోచి, సులభముగ గమ్యస్థానమును చేరగోరుకాలమున కఠినదాట్ల క్రమము వ్రాయుట లాభకారి యగునా యను యనుమానము పొడము, వివరించి వ్రాయక 8 విధములుమాత్రము వ్రాసియుందుల నేర్పరులు తక్కువిధముల గ్రహించి సంగ్రహించెదరను నమ్మకముచే యిప్పటికింతతో విరమించితిని.


అష్టవిధముల దాట్లవివరము. Eight Kinds of Leapings

1.	ఎత్తునకుదాటుట	Leaping Hight
2.	ఎత్తునుండిదాటుట.	Leaping down.
3.	నిడుపునుదాటుట.	Long jump.
4.	ఎత్తునుదాటుట.	High jump.
5.	కర్రదాటు.	Pole jump.
6.	తాటిదాటు.	Rope jump.
7,	కుప్పిదాటు.	Spring jump.
8.	బల్లెపుదాటు.	Spear jump.

6. ఇందుల పలువిధములు గలవు. కుడి యెడమలకున్ను, ముందువెనుకలకున్ను కూడ విభజించినచో 40 నలుబదివిధముల దాట్లగును. పైయొనిమిది విధములు, బాగుగనేర్చిన సాధకభేదమేగాని, సాము భేదము లేనందున అన్ని విధములు సులువుగ నేర్చుకొనందగు విధమున ముందు వివరమున విశదముగ వ్రాసియుంటిని గాని అన్నివిధముల నేర్చి, యెన్నికకెక్క జయలాభవంబులు గలిగి, యరాతుల పలాయితులజేయునై పుణ్యత గలిగి అమలజయించి, లాతివారలు కీర్తింప యశఃకాములై దినదిన ప్రవర్ధమానులరై వర్ధిల్లెదరుగాత.

7. ఇందుల ప్రతిదాటును, నిలకడగ నిల్చియు, పరుగువారియు, ద్వివిధమైయున్నయదిగాన, రెండుపద్ధతులు, వద్దనక బుద్ధిన నేర్పించుచుండవలయును. ఉపాధ్యాయులు తరగతికి నేర్పబోవునపుడున్ను, దాటవిడిచి నపుడును, తాను ముందుగ స్థలసామగ్రుల పరీక్షించి, దుముకుస్థలముల ఇసుకగాని, పొట్టు, పూక, మొ॥ మెత్తని వస్తువులనుగాని పరపించి యట్టిచోట ముళ్ళు, కళ్ళు మొ॥ కఠినపదార్థములుకలసి యుండకుండ పరిశీలించి, కాళ్లు, వ్రేళ్లు, కీళ్ళు మొ॥ సంధులకు, ఇరుకు, బెణుకు మొ॥ యుపద్రవములు తటస్థించిన లాభమునకు బదులు నష్టముసంభవించును గాన, జాగ్రతకలిగి, శ్వాస బంధన, నరముల బిగింపు, శరీరసంధులవరింపు, శ్వాస సంధుల బంను బస్తుగ, పట్టి, కట్టి యుంచుట మొదలగు నేర్పుల నుపన్యసించుచు, ఓర్పునేర్పులు కలిగిజాగరూకతతో యలవర్చవలెను.

8. దాటుడు కొయ్యలవగా ఎత్తుదాటుటకున్ను, కర్రసహాయమున్ను, త్రాటిసహాయమున దాటుటకున్ను యుపయుక్తమైన సాధన సామగ్రి. కొయ్యల దాపుననుండి నిడుపు దాటుటకు కూడ యుపయుక్తమగును.



Leaping standard. దాట్లకొయ్య (లీపింగ్ స్టేండర్డు).

ఈ దాట్లకొయ్యలు, టేకి-చేవ మొ॥ ఘట్టికర్రతో జేయించవలెను. అవి ¼ గాని, మూడున్నరగాని మొదటయున్న, 2 అంగుళ్ త్రీఫోర్త్సుగాని 2 అంగుళ్ వన్‌ఫోర్త్ గాని చివరయుండునలుపలకల కూర్పించి 14 గాని, 15 గాని అడుగుల పొడవుయుంచి, (నుడిగుణుపులు లేనివి సంపాదించవలయును.) 2 న్నర లేక 3 అడుగులు భూమిలో పూడ్చుభాగము పలకలగా వదలి, తలిస్థాది మూలలమార్చి, గుండ్రాకారము వచ్చునట్లు చిత్రిక పట్టించి, భూమిలో పూడ్చుభాగమువరకు తారుపూచి, పైభాగము మొదట అడుగున్నర విడిచి, అచ్చటనుండి ప్రతి అడుగువరకున్ను (వన్‌ఫోర్త్) పాతిక కన్నములు, ప్రతిఅంగుళము వరకున్ను (వన్‌ఎయిత్) పరకకన్నములు అంగుళములోతు కోయించి, తెల్లరంగు పూయించి, పాతిక, అర, అడుగు స్థానముల యర్రరంగుతోను, అంగుళములు యావత్తు నల్లరంగుతోను, అంకెలు యర్రరంగుతోను వేయించి, పైచిన్న పెద్ద కన్నములకు సరిఅయ్యిన సీలలు 3 అంగుళముల పొడవుగలవి సిద్ధము చేయించుకొని, 10 గాని 12 అడుగుల వైశాల్య ముండు నటుల పాతించి, బయలుదేరు భాగము ఘట్టిగా యుండునటుల భద్రపరచి, రెండవభాగమున 1 అడుగులోతును దాటుడు కొయ్యల వైశాల్యమున 20 అడుగుల పొడవున, గొయ్యను తీయించి, అందుల ఇసుకగాని, ఊట్టుగాని, ఊకగాని వేసి భూమి సమానాంతరమునకు పూడ్చి యుంచవలయును. (ముందు వెనుకల, పార్శ్వముల యితర సామగ్రి యావత్తూ సాధ్యమైనంత దూర ముండునటుల జాగ్రత్తపర్చి,) 15 అడుగుల పాతికలావు నూలుత్రాటికి చివరల యిసుకసంచు లమర్చి యుంచవలెను. పల్చని వెదురుగాని బద్దగానిమధ్య వంగనిది హానిలేనిది కూడ యుపయోగించవచ్చును.

(High jump హైజంప్.) ఎత్తుదాటుట.

1......ఎదుట అడ్డుగా వ్రేలుచున్న త్రాటికి 1 మూరెడు దూరమున ముంగాలిపై నిల్చి చేతుల బొట్టనవేళ్లను తక్కినవ్రేళ్లతో నొక్కి పిడికిళ్లు బిగించి, మోకాళ్లు వంగునట్లును, గుప్పిళ్లు పిరుదుల వెనుక యుండునట్లును, చేతులు నిడుపుగా వీపువైపున యుండునట్లును, శరీరముతూచి శ్వాస పూరించి, మోచేతులు వంచి, గుప్పిళ్లు తలవైపునకు యగరవేయు యూపుననే పైకి ఉప్పించి పంజాలపైనెగసి త్రాడు దాటుతోడనే, తల సమానాంతరమున గుప్పిళ్లు ముందరకు నిడుపుగాసాచి, త్రాడు దాటినపుడు పిరుదలు నంటియున్న, మడమలు వెంటనే ముందునకు తెచ్చి శ్వాస బిగబట్టియేయుంచి, పంజాలపై పిట్టవలె నెమ్మదిగా భూమిపై వ్రాలి, రెక్కలు రెక్కలవలె ప్రక్కలకువాల్చి, పాదమంతయు వెంటనే భూమినానని, ప్రక్కకు కాలిడి రెండవది దానిం జేర్చి, చిన్న నెమ్మదడుగుల తరగతిని జేరవలయును.

2 ఎడమచేతివైపున త్రాడు యుండునట్లు ప్రక్కల పైప్రకారమే కూర్చి, వంచి ఉప్పించి, యెడమ పిడికిలి యెడమవైపునకు రెండవ పిడికిలి ఛాతీమీదుగా తలపైకి నిడుపుగా విసిరి విసురుటలోనే నెగసి, త్రాడు దాటి తోడనే, చేతుల ప్రక్కలకు జేర్చి, కుడిప్రక్క త్రాడుండునట్లు ప్రక్కగా వ్రాలి, పైప్రకారమూని, నిల్చి, నెమ్మదడుగుల తరగతిని జేయుచూ, ఉప్పించునపుడును, భూమి నానునపుడును, మడిమ తాకకుండ నెమ్మదిగా చప్పుడుగాకుండ భూమిపై వ్రాలుచు, వ్రాలి, నిడుపుగా నిల్చి, శ్వాస విడుచుచూ రావలయును.

3. కుడిచేతివైపున త్రాడుండునట్లు ప్రక్కగా నిల్చి, పై ప్రకారమే ఎడమచేతి వైపునకు త్రాడుండునట్లు దుముక వలయును,

4. త్రాడువైపున ముఖముండునటుల నిల్చియుండి, పై రీతిని పైకెగయుతరి త్రాడు సమానాంతరమునకు వచ్చు సమయమున, గుప్పిళ్లు తల సమానాంతరమునకు వచ్చునరికి, మోచేతుల కుడివైపునకు విసిరి, ఆవూపున ముఖము త్రాడువైపునకు వచ్చునట్లు, అంతరాళమున కుడిమీదుగా తిరిగి, త్రాడుమీద పడకుండ శరీరమును ముందునకు విసరి, త్రాడువైపున ముఖముండునట్లు నెమ్మదిగా వ్రాలి, ప్రక్కకు కాలిడి రెండవ యడుగు దానిం జేర్చి తరగతిని జేరవలెను.

5. పైప్రకారము నిల్చి, మోసి, యెడమ ప్రక్కకు మోచేతులు విసిరి, అప్పుడునే ఎడమ ప్రక్కగా తిరిగి, ... ముఖముండునట్టుల నిల్చి, పైకీలిని తరగతిని జేరవలయును.

6. తనయెదుట అడ్డముగా వ్రేలుచున్న తాటికి, ఒకరెండుబారల దూరమున నిల్చి మూరెడు కుప్పించి ముందునకు దుమికి, దుముకుటలోనే యెగసి, తాడు దాటునపుడును మోకాళ్లు వాతినంటినట్లుగా ముద్దగా నెగసి, వెంటనే మోకాళ్ళకంటె ముందు. పాదములు వెళ్ళునట్లు కాళ్లు ముందునకు విసిరి, చేతులును ముందునకు చాచియుంచి విల్లంబు వంపు రూపున, యెత్తికుంగియున్న ఛాతిని నెమ్మదిగా దాటిభూమిపై పాదములు నానవలయును.

... ఇటుల ప్రతిదాటు తరగతి యావత్తు ముగించిన పిమ్మట, చేతనున్న మరిరెండు మేకులను పై అంగుళపు కన్నముల నమర్చుచు, వాటిపై తాడునిలుపుచు తిరిగి యదే ప్రకారము నొక్కొక్క యంగుళము హెచ్చింపుచు, క్లాసునొక్కడైన తాకకుండ దాటుచుండిన హెచ్చింపుచు దాటించి వివిధవిధములైన దాటుల యన్నిటియందు యొక్కవిధమైన హెచ్చుతక్కువ జూపుచు చేయించి, హెచ్చుదాటిన వానిని హెచ్చరించి మరివకసారి క్లాసు యెదుట జేయించి చక్రముప్రకారము అందరిచే జేయించి ముగించునది.

ఎత్తునుండి దాటుట. ద్వివిధము.

పల్లపుదాటు To leap depth టు, లీప్ డెప్తు.

భూమినుండి పైకి అంగుగా నమర్చి, యెంత యెత్తు కావలసి యున్న అచ్చటినుండి దుముకుటకు వీలగు చిడీలనమర్చి, యెంత కావలసియున్నదో అంత యెత్తు చిడీపైనుండి దుముకుట. మొదటిది.

మొదట నిచ్చెన మోస్తరుగా యమర్చి, అందుండి యెంత యెత్తు కావలసియున్నను అంత యెత్తున నిల్చియుండుటకు తగిన మార్గములమర్చి, వక పీటను అందుపై అమరియుండునట్లు చేర్చియుంచుట. రెండవది.

... భావి మోస్తరుగా ... అందుల ప్రక్క ... వెడల్పుగ నమర్చి అందుల యిసుక పోయించి చిడీలప్రక్కగా క్రిందకు దుముకునట్లును చిడీపై క్రిందనుండియుండునట్లును యేర్పరచిన యెత్తునకు దాటుటకును (To leap hight లీప్ హైట్) కూడా యుపయుక్తమై యున్నది ... [illegible]

పల్లపుదాటు- Leaping depth. లీపింగుడెప్తు.

1 నిల్చియు - వంగియు - రెక్కలెత్తి - ఛాతీముందునకు విరచి - మో రెత్తి - పిడికిళ్లుబిగించి నేత్రములయెదుట బిగియబట్టియుంచి - పంజాలపై నెమ్మదిగ నుతకవలయును. పాదములు భూమినానుతరి - శ్వాసబిగించి - ఒడలు తేలికజేసి - ... లయునుగాని - మొద్దువలె గట్టిగాపడిన కాలికీళ్ళకు భంగముకలుగునని తెలిపి, నరములబిగించియుంచి శ్వాసపూరించి డిగ్గనురుకుటసుకరమైయుండునని కరపియుట్లలవరదునది.

2. చీడీలమీదగాని, మరమెట్లమీదగాని - పిరుదులు మడిమలకు తాకునట్లు - మునిపంజాలపై కూర్చునియుండి - చేతులు కాళ్ళచిటికెనవ్రేళ్లనగ్రవ్రేలునట్లు - ఛాతీపై కెత్తి నిడుపుగానుండి - మెడవంచి మోకాళ్లువంచి - వ్రేళ్లపైనుప్పించి - చేతులుముందునను రెక్కలవలె నెగరవేసి - తలసమానాంతరమున ముందుకై చూపియుంచి - కాళ్ళనిడుపుజేయుచు - పాదములు ముందునకుజాపుచు - మోకాళ్ళకొద్దిగా వంగియున్నరీతునే యుంచి - క్రిందకు వచ్చుపడిని - రెక్కలల్లార్చుటవల్లనాపుకొనును - నెమ్మదిగ పంజాలపై పిట్టవలె వాలవలయును.

ఎత్తునకుదాటుట To leap hight టులీప్ హైట్

పల్లపు దాటు పరికరములే దీనికి నుపయుక్తములు. గానిమునుస్థానముస్పృక్తరముగనుండును గాన అచ్చట మరబల్లగాని - గట్టిస్థానముగాని యుండవలయును. ముంగాళ్లపైనిల్చి - శ్వాసపూరించి కుప్పించి పైకెగసి - ఛాతియెత్తియుంచి - శరీరముకుంచియుండువనువంచి - పిడికిళ్ళముందునకు సాచి - గమ్యస్థానమున జేరుటల్లో పిట్టవలె రెక్కలల్లార్చుచు నెమ్మదిగ వాలవలయును. ఇది కఠిన సాధకముగానజాగరూకతగలిగిజేయవలయును.

నిడివిదాటు Long jump లాంగ్ జంప్

ఇది మిగుల యుపయుక్తమైనసాధకము. సమానాంతరమైన భూమిపై హద్దు ఏర్పాటుజేసి - దానికి 8 అడుగులయంతరమున (5 అడుగుల వెడల్పును, 12 అడుగుల పొడవునుగలిగి) ఒక అడుగులోతును త్రవ్వించి భూమిచదరమునకు సమముగా నిసుకపోయించి నింపియుంచునది. హద్దునకుపైన తనపరుగునకు కావలసినంత దవ్వునునిల్చి చిన్ని చిన్ని కుప్పిగంతులతో పరుగు ఆరంభించి - క్రమక్రమము వడినధికముజేయుచు వేగమునవచ్చి - హద్దునను కాలిబొటనవ్రేలానునట్లుదాటి - ... రెండుకాళ్లు కలిపి యిసుకలో దుముకవలయును - అట్లుదుముకునపుడు చేతులుగాని కాలుగాని - పిరుదులుగాని వెనకనానకుండునట్లు ... హద్దునుండి

కాలానినను-క్రమమైన దాటుగా లెక్కగొనరు - గావ నటులపడకుండ శరీరభారము మోటిదునకునుంచి యూరుకుచుండునది.

3. హద్దునకు బొటమనవ్రేలానునట్లునిల్చి - యచ్చటనుండియే కుప్పించి యెగసి దాటుట నిలకడదాటు. దీనికి పరుగు అవసరములేదు. దీనినె కుప్పిదాటనియాడుదురు

కఱ్ఱదాటు Pole jump పోల్ జంప్

1 కుమారు 16 లేక 18 అడుగులయెత్తుగల రెండుకొయ్యలను 12 లేక 14 అ॥ వైశాల్యము (దునటుల సమానాంతరమైన కళింప్రదేశమునపాతి - భూమి యెత్తునుండి 4 అడుగులపైన 3 అంగళముల కొకరంధ్రముండునటుల రెండు స్తంభములనుచివరవరకు రంధ్రములుపొడిచి - ప్రతియడుగునకు నెల్లమార్కునను-అంగుళములను నల్లమార్కును-కఱ్ఱలకు తెల్ల పూతయు పూయించవలయును - అడుగడుగునకు యున్నరంధ్రములకు రెండులావుసీలలును - అంగుళమునకు రెండుసన్ననీలలమర్చిఅందు పైయడ్డుగా త్రాడునుంచ నెంచిన-రెండుగుడ్డసంచుల నిసుకతోనింపి యాత్రాడు చివరలవ్రేల విడవవలయునులేదా సన్నపాటివేణువుగాని-లేక యంగుళము చదరముగలకఱ్ఱబద్దగాని యుంచవలయును

2 దాటుకఱ్ఱ 14 లేక 16 అడుగులపొడవును - ననుపుగలిగి బూలలేని గట్టివెదురైయుండవలయును. అభ్యాసకులకు 10 లేక 12 అడుగులపొడవుగలవియున్నచాలును- వీటిఆద్యంతములవరకీలి - తొడియమర్చి యుండవలయును.

3 తనయెదుటయడ్డము గాగట్టబడిన-అడ్డుకంటెతన చేతనున్న వేణువును బెత్తెడెత్తుగ ఎడమచేతిని (బొటమనవ్రేలు కిందివైపునకు చిటికెనవ్రేలు పైవైపునయుండునటుల) త్రిప్పిపట్టి- ఆచేతికి గజముపైగా క్రమముగా (అనగా బొటమనవ్రేలు పైవైపునకు చిటికెనవ్రేలుక్రింది పైవైపునకునుండునట్లు) కుడిచేతినిపట్టి-దాటుఎత్తునుబట్టి వెనుకకుపోయి క్రమస్థానమున నిలువవలయును- పిమ్మటచేతులనున్న కఱ్ఱవెంట ముందునకు జాపుచు - అడుగడుగునకు జేర్చుచువంటియడుగున కుప్పించుచూ - అంతకంతకు ఇడియిడుమడించు చు పరుగిడి - త్రోలుఅడ్డునకు గజమీవల కఱ్ఱమొనయాని - అని యానుటలోనే - కుప్పించి పైకెగసి - చేతకఱ్ఱ నిలువున నిల్చుతరికి - శరీరము కఱ్ఱకడ్డముగా యుండునట్లు బిగియపట్టి-పై చేతలాగిపట్టిక్రిందిచేత నొక్కియెత్తుచూ - చట్టున వెనుకకుతిరిగి చుట్టిఅడ్డుగానున్న త్రాడు,వేణువుగాని చేతికిగాని కఱ్ఱకుగాని తాకకుండునట్లు భద్రపరచి - చేతకఱ్ఱనువచ్చినవైపునకువిసరి,విడచి- రెండవవైపున - అడ్డునకు రెండడుగులదూరమున నిలువున దిగునట్లు-చేతులుపైకి విసరుకొనుచూ-నెమ్మదిగాముంగాళ్లపై వంగిరొ...ఠి-శ్వాసపట్టి పైపువకు దృష్టిసారించి-శమరెప్పపాటు(ప్రా) నిలచి-తరగతిని చేరినిలుచునది.

4 ఇటుల 2 అంగుళముల చొప్పున సాధ్యమైనంతవరకు హెచ్చించుచూ - దా

టింపుచూవచ్చి- ఉపాధ్యాయులభ్యాసము లురుకుస్థానము ననిలచి - వారికి పోనిబోరయు కుండ కాపాడుచు - కఱ్ఱపడుస్థానమున తరువాతి యభ్యాసకుని నిలిపి కఱ్ఱక్రిందపడకుండ పట్టుటీకునేర్పి - పట్టించి - వానిచేదాటించి - పైవానిచే పట్టింపుచూ దాటించుచు - తరగతి యావన్మందిచే-చేయించి ముందురీతి ముగించునది.

కుప్పిదాటు. Spring jump. స్ప్రింగ్ జంప్

అడుగున యడుగుకంటె వెడల్పుగల 6 అడుగుల చెక్కయు - దానిపైయొకటికంటె మరియొకటి హెచ్చుగనుండు 8 ఉక్కుచుట్టులనమర్చి - 8 అడుగుల పొడవుగల మరియొక బల్ల వాటిపైబిగించి ప్రక్కలతోలుమడిచిగాని- ముడువకగానియుండునది స్ప్రింగుబల్ల యనబడును. దీనిపల్లపువైపునుండి పరుగుబారివచ్చి స్ప్రింగుబల్లచిగురున తొక్కినసరికి - క్రిందకువాగి పైకెగరవేయును. ఆసమయమున పైకిలంఘించి-యెదుటనున్న యెత్తును దాటింపుచు - అటుపైసాధ్యమైనంతమట్టుకు రెండునిలువులపైన యెగయు సామర్థ్యము వచ్చువరకు కుప్పించి - పొడవునెత్తునుకూడ దుముకువిధములుబాగుగ కరపవలయును. ఇవి బాగుగ నేర్చినపిమ్మట నెగసి-అంతరాళమున మోకాళ్లురొమ్మునొక్కి - తిరిగి విప్పిమునుకుట - చేతులరొమ్మునొక్కిపెట్టియురుకుట- పిమ్మట మోకాళ్లు రొమ్మునంటునరికి- చేతులతోవానినినొక్కి- తిరిగివిడిచి-క్రిందకువచ్చునరికి సర్దుకొని నిల్చుట - పైకెగయుతరిని కుడిచేతియూపున కుడివైపునకును - ఎడమచేతియూపున యెడమవైపునకును - ఒకటి రెండు మూడుసార్లు గాలిలో చక్రమువలె ప్రదక్షిణములుచేసి యెప్పటితీరున దుముకుటనేర్పి-పిమ్మటఒకరియెగురునే - రెండు మూడు మొగ్గలు వేయుటీరు కరపవలయును. పిమ్మట యాత్రీరుననే వెనకపల్టీలనునేర్పి - రెండును ఏకయూపునజేయుట యలవర్చవలయును. ఈయంతరలాఘవము- పల్టీలు బాగుగ నలవడినపిమ్మట-స్ప్రింగుబల్లగాని - వలగాని - యిసుకపల్లములుగాని- గడ్డిపరపులుగానిలేక-యెచటనైనను-నీటనైనను సులువుగాజేయుంచనగును. ఈస్ప్రింగుబల్లకు బదులుగాసాధారణకోళ్లబల్లనుగాని గుఱ్ఱమునుగానియుపయోగించనగు

చక్రంపుదూకుళ్ళు. Hoop jumps. హూప్ జంప్సు

అన్నిట మిన్నయైనపిమ్మట- తిరిగి స్ప్రింగు బోర్డుసహాయమునగాని-లేకగాని -(గజముకైవారముగల చక్రముల నేర్పరచి యంతరాళమునఅందులనుండి పోవుటకు వీలుగా కట్టించి)- కుప్పించియెగసి - చక్రముల తాకకుండ అందులనుండి దూరిపోవుట వలవరచుకొనవలయును - అంతకంతకు చిన్నచిన్నచక్రంబులదూరిదాటుటయు - దాటినపిమ్మట పల్టీకొట్టి నిల్చుట అలవర్చనది. ఇటుల వరుసను పెట్టినయనేక చక్రములగుండాదూరిపోవుటకూడ సుకరముగా అలవర్చుకొనవచ్చును. తిరిగి భూమిపై వచ్చినిలుచువరకు - శ్వాసపూరించి నిల్చుట అలవర్చుకొనదగు - దీని నేర్క్రంబు మాత్రుల్యపూర్వక

విద్యల వ్రాసియుండిరి. ఈకాలములో నంతరాళవిద్యలనవసరమనితోచినను - కష్టసాధ్యమనితోచినను - శ్వాసబంధనాదులు - దీర్ఘాయువును శరీరపుష్టుల చలింపనీయక - నిర్వాయుచలనదీప శిఖయుంబోలె నిశ్చలనముగ యుంచగలుగును గాన ముఖ్యముగ నేర్వందగు విద్యగా నేర్వందగును.

తాటిదాటు. Rope jump. రోప్ జంపు..

ఇదిమిగుల సుకరమైన విద్య - వుయ్యాల చక్రములు [Trapize & Rings] వ్రేలు స్థంభములకే యీతాటినికట్టి - తాడుయెదిరంతదూరమునీ - మిట్టగా యుండునటుల యేర్పాటుజేసి - అందు పైకొననునిల్చిపట్టి - జవ్వాపున రెండవకొనకు వచ్చులోపల తాటిపైచేతులతో పైకిపడిగా పాకుచు నడచి - రెండవకొనను తాడువచ్చుసరికి యురుకుట యలవర్చుకొని బాగుగ పై సాకుట యలవడినపిమ్మట అడ్డుగా త్రాటిని విద్యార్థి పైనిపారికిన ఉన్నతమునుబట్టి - పట్టి - దానినిదాటి-చేతిత్రాటని విడిచి - నిల్చునటుల అలవర్చవలయును - ఇటుల తాటినిగాని - తడకనుగాని - వలగాని-నేర్చుకొలజిహెచ్చుచేయుచు -మూడునిలువులవరకు, దుముకుచు యలవర్చి - పిమ్మట రెండునిలువుల గోడమోస్తరు ఘట్టిపెట్టువు అడ్డుగాయుంచి- దుముకునప్పుడుకూడా - తాటికొన చేత పట్టియేయుండి తిరిగి - అతాటిసహాయమున యెత్తునకెగసి - అందునిల్చి తిరిగియథాస్థానమునకు వచ్చుట యలవర్చవలయును.యిది బాగుగ నేర్చినపిమ్మట మరికరిసికూడతీసుకొనిపోవుసమర్థత నేర్వవచ్చును.

బల్లెపుదాటు Spear jump స్పియర్ జంప్.

ఇదిమిగుల రమణీయమైన కఠి విద్య వివిధజాతుల సాముల గడితేరిన మంచి నేర్పరులు నేర్చెడువిద్య, ఈటెసాములు, బల్లెపుపోట్లు నేర్చిన ప్రముఖులు, వారివారి యిత్తుగలనుబట్టి, బాణాలతో బల్లెపుసామును, యీటెపోట్లును, బాగుగా నేర్చిపిమ్మట రెండవకొన భూమినానిపైకెగయుట, దానిపై అంతరాళమునకు లంఘించి యెగయుట అందుపై కర్రిపాడుకెగసి దాటుట అటుపై మొనవానుటలో పైకెగసి మొగ్గకొట్టినిల్చుట బాగుగనేర్చి చివరబల్లెముగాని ఈటెగాని అమర్చినకర్రతో సాముజేయుచు మొనభూమినానుటలో, అతిలాఘవముగ యూతిరిపట్టున పైకెగసి, అంతరాళమున మొగ్గవేసి పైకీలిగా భూమిపైనిల్చి తిరిగ దేప్రకారము పదేపదేజేయుచుండిన ఈటెకొననానినానుటలో పైకెగసి మొగ్గకొట్టినిల్చుట సుకరమైయుండును. పిమ్మట అశ్వారోహణాదులు బాగుగ నేర్చి వానిపైనుండి బల్లెపుపోట్లు ఈటెసాములుజేయుచు బల్లెములతోకూడ లంఘించిదాటుట గుఱ్ఱములపైకెగసి లంఘించిదాటితిరిగి తనగుఱ్ఱముపై వాలనభ్యసించుట మొదలగువిద్యలు. ఈబల్లెపుదాటు నేర్చిన నేర్పరులు సుకరముగ నేర్పించవచ్చును. ఇదికళాశాలలు నేర్పుట దుర్లభము గావున గుఱ్ఱపుబాణాక[illegible] [illegible] నేర్చి నేర్పనైన ప్రసిద్ధినవచ్చును.

పంక్తిపరుగు Trible March (ట్రిబిల్ మార్చి)

క్లాసు అనగా తరగతిని కవాతుకేయుస్థలమునకు. తగురీతి బారులుతీర్చిచిన్న పొట్టితరగతివాండ్రను క్రమముగ ముందు తరగతులయందును పెద్ద పొడుగు తరగతివాండ్రను వెనుకవరుసలయందును యేర్పాటుజేసినిల్పిఎడమమోకాలు వంగియుండునటుల ఎడమకాలుముందునకువేయించి అందరికాలిబొటనవ్రేళ్లను ఏకరేఖలో యుండునటుల యున్న మోకాళ్ళు వంగియుండునటులయున్న చాతి ముందునకువిరిచి మెడయెత్తి ఛాతి యిరుప్రక్కల గుప్పిళ్లానునట్లుమోచేతులు వీపువెనుకతట్టు యుండునట్లు బిగయపట్టిశరీరము సమానత్తుద్వృషపడునటులనరములబిగించి శరీరము కొద్దిగావంచి పంజామట్టుపు భూమినానునట్లు నిల్పియుంచవలయును

[illegible] ప్రతిపరుగునకు (ఉపాధ్యాయులు) పైజెప్పిన పద్ధతినినిల్పి, సిద్ధము సిద్ధము పరుగు — రెడి- రెడి అవె అనునాజ్ఞలను యిచ్చి వారివెనుకనే నెమ్మదిగా పరుగు బారుచు పంక్తి చెదరకుండ వరుస వీడకుండ వెనుకముందులుగాకుండ బారులుతీర్చి స్వాసలుబట్టి దృష్టిచలనముగాకుండ పరుగుబారునట్లు హెచ్చరింపుచు వక్రగతిగాని వడిజడిములుగాని కలిగి బారులనుస పంక్తులక్రమము పాడగునట్లు తోచిన (అగుము-హాల్టు) ఆజ్ఞనిచ్చి ఆపి సవరించి తిరిగి సిద్ధము పెలుపడు ఆజ్ఞనిచ్చి పంజాలపై పరుగు బారించుచురావలెను. ఇటుల పరుగిడి వచ్చినవెంటనే మాటాడుటగాని క్లాసువిడిచిపోవుటగాని ఛట్టివిప్పుటగాని జరుగనివ్వక స్తిమితముగ శ్వాస ముక్కురంధ్రముల విడునట్లు జాగ్రతపుచ్చుకొని శ్వాసలాడి శాంతించినపిమ్మట క్లాసు క్రమప్రకారమిడుదలజేయవలయును. (వెంటనే ఛట్టివిప్పుటగాని దాహముపుచ్చుకొనుటగాని కూడదు.)

పంక్తి పరుగు క్వాడ్రుపిల్ మార్చి Quadrupil

పైపరుగు నీమములు పద్ధతులు అనుసరించి అదేప్రకార మందరు కలిసి పంక్తులు చెదరకుండ పరుగిడుచు బిగయబట్టిన పిడికిళ్లు చాతీయెదుట చక్రములరీతిని [illegible]గా త్రిప్పుచూ ముందుపంజాలాని యానుటలోనే పాదమెత్తి వేయుచు పైదానికంటె తక్కువగా కుంగి తలముందుకుచాపి పంక్తులు చెదరకుండ రమణీయముగా యుండునట్లును పంక్తులు జిగిబిగి చెడకుండ ఉపాధ్యాయులు చేరువుననే పరుగిడుచు [illegible]ములు లేకుండ ఓర్పు నేర్పులతో చేయించి తరగతివారిగా నిలుపుజేసి పైపద్ధతులను కొంత మిదుదల జేయవలయును.

ఇచ్ఛపరుగు ది రన్ Run

ఇది బారులుతీర్చి పరుగిడుటకు వీలులేదుగాననే దీని కిచ్ఛపరుగని నామమొచ్చినది. స్థలవైశాల్యమునుబట్టి ఏకబాటున అందరికాలిబొటనవ్రేళ్లు పంక్తి[illegible]నట్లు పైరీతినినిల్పి సిద్ధము, సిద్ధము, పరుగు (Ready ready off) అనునాజ్ఞ[illegible] [illegible] ముందు[illegible] [illegible] ([illegible] విస్తారముగ [illegible] [illegible])

ఇయ్యది పిల్లలవయస్సును తరగతినిబట్టి 60 గ॥ మేర ముందు పరుగుపాటట అటునుండికూడ పరుగిడివచ్చుట. శ్వాసలు నిలకడగ విడుచుట అలవర్చి అటుపిమ్మట 100 గజములమేర అలవాటుజేయించి తరువాత 150-200-300 చొప్పున క్రమముగ హెచ్చించి పరుగిడుట అలవరించి పదపడి పాతికమైలు ఆవల అరమైలు మైలుక్రమముగ అలవాటుజేయవలయును.

ఇటుల పరుగిడునపుడు దృఢముగ నాభికమలముచుట్టి నడుమునకు వేసి ల్పుకాసియును బీజములు వానిగూళ్లంద్రోచి కాపీనమును కట్టునటులయును కొద్దిగాని గొప్పగాని పరుగెడిన వెంటనే కాసి చెడ్డీలు విప్పకుండయును నాసికాపుటములట్టు సే మాత్రలగశ్వాసలు పుచ్చునటుల యునురోమకూపములు ముకిళించి శ్వాసలు శాంతించు వరకు దుస్తులువిడిచి గాలియందు తిరుగుట దాహముతాగుటకూడదనియుశాసింపుడు

వడినడుక బాగుగ అలవడినపిమ్మట వరుసలు (ఫైల్సు) మార్చినడుచుట. పంక్తులు (లైన్సు) అనేకవిధముల విడదీసి నడుపుట అలవర్చవలెను.

వరుసలు క్రమముగ ముందు వెనుకలకుపడియపిమ్మట తిరుగుళ్ళయినడిపించి పిమ్మట ముందు వరుస (నెంబర్ ఆఫ్) లెక్కింపించి ముందు వరువారిసంఖ్య వెనుకవరుసవారును. తమయెదుట వారిసంఖ్యనుజ్ఞాపకముంచునటుల కగపినడకలలో (Deeps) డీప్సు అరిబేసిలు వెనుకకు తగ్గించి రెట్టితరగతులుగానడిపించుట అలవర్చవలయును. ఈసరి చేసులు రెట్టింపుతరగతులైనపిమ్మట బాగుగఅలవర్చి పిమ్మట (డయాగ్నల్ మార్చి) మూలలకు తిరుగుళ్ళు (Turnings) మైత్రిప్పి మూలలకు నడిపించవలయును.

ఇటుల మూలలకు నడుపుతేని క్రమముగ నడుచుట అలవడువరకు పంక్తులు తలనకదారిగ పోవుట సంభవించునుగాన పంజాలు పట్టుడు (లాక్ యువర్ ఆర్మ్స్) అనునాజ్ఞనిచ్చి పక్కవారి పంజాలలో తమపంజాలు మెలివేసిన పట్టును. రొండలదాపున నొక్కిపట్టునటులయును అడుగుకలపి సమగమనమున నడిపించి ఆగుడు Halt (హాల్టు) అజ్ఞనిచ్చి—అఆజ్ఞతో నిలుచుట చేతులుపట్టువదిలి—(పో) నిల్చునటులవర్చవలెను అటునుండి వీలయిన వయిపులకు త్రిప్పి—తిరిగి చేతులు పట్టించి నడపించుచుండవలయును. అటులకూడ తరగతులు క్రమముగ నడువనిచో (లాక్ యువర యల్బోస్) మోచేతులు కట్టుడు అను నాజ్ఞనిచ్చి చేతులు మెలికవేయించి క్రమప్రకారము నడిపించునది.

ఇటుల బాగుగ యలవడిన పిమ్మట—చేతులు కట్టకయే పంజాలు పట్టకయే—అనేక విధములగ—అష్ట దిక్కులకును తాను మద్ద్యగానిచ్చి చక్రమురీతిని—తనచుట్టు—తరగతి వారీగా—తరగతులనేక విధముల నడపించుచు—వుపాధ్యాయులీ కవాతుచెప్పునపుడు—జాగరూకతతోను—కరుకుగానునుండి సమర్థించవలయును.

ఫైల్ మార్చి—వరుస నడక File March పంక్తి నడక—Line March [illegible]

[illegible] Right form company [illegible]

మొదటి చిన్నవాడు ౧ అడుగు కుడికివేసి కుడికితిరిగి నిల్చునది. తక్కినవారు కుడిసగము Right half turn తిరిగి వకరికంటె మరివొకరు క్రమముగా వడిఅధికము చేయుచు—పంక్తివిడిపోకుండ—గమనభేదముగాకుండ—నాట్యమురీతిని—క్రమక్రమమున చివరవారు పరుగిడునటుల నడిచి—నిల్చియున్న చిన్నవాని యెడమచేతివయిపుగరమ్యగతి నడుచు గమ్యస్థానమునజేరి నిల్చునది.

పంక్తి యెడమకేడు లెఫ్ట్ ఫారంకంపెని Leftform company చివరచిన్నవాడు అడుగుయెడమకువేసి—యెడమకుతిరిగి Leftturn జేసినిల్చునది. తతిమావారు యెడమసగముతిరిగి—పైగమునమరీతిని యెడమకునడిచి గమ్యస్థానముజేసి యెడమవయిపు నిల్చునది.

పైరెండుఆర్డర్లు వరుసకుడికిజేరుడు + వరుసయెడమకుజేరుడు—అని పంక్తినడకలలోను చెప్పి చేయించుటకద్దు యెట్లన?

పైరీతినే మొదటిచిన్నవాడు కుడికడుగువేసి—కుడికితిరిగి నిల్చుట—తతిమావారు—మొదటివాడు కుడికిఅడుగువేయుటతోనే తతిమ్మావారు ముందునకు—నడుచుచు—ముందువెళ్లినిలిచియున్న చిన్నవానియెడమచేతిదాపునకు రావేగమే అడుగు కుడికివేసి అటుతిరిగి—జేరినిల్చునది.

వరుసయెడమకు చేరుడు రియర్ ఫారంఫైల్ Rearform file పైరీతినే మొదటిచిన్నవాడడుగు యెడమకువేసి—అడుతిరిగినిల్చునది—పైరీతినిముందునకు నడుచుచు—నిల్చియున్న చిన్నవాని—కుడిచేతివయిపునజేరి నిల్చునది.

కుడిమీదుగా వెనుకదిక్కుపంక్తి రైట్ యెబౌట్ ఫారంకంపెని Right about form company ఏకవరుస, నడకలోను—తరగతులు నడుచునపుడును ఈయాజ్ఞనివ్వవచ్చును. మొదటిచిన్నవాండ్రు కుడికిఅడుగువేసి కుడిమీదుగా వెనుకకుతిరిగి నిల్చునట్లును తతిమాయావత్తు—(వకతట్టుడుఅడుగు (Quick mark time) వదచ్చక్రము క్రమముట్టూవచ్చి వాని యెడమచేతివయిపున జేరినిల్చునది. Right about from file

పిమ్మట తరగతి వరుసకుమార్చి (Line change to file) లెఫ్టుఎబౌట్ ఫారంకంపెని తోడమకు వెనుకకు జేరుడు—అనునాజ్ఞనిచ్చి—మొదటి చిన్నవానిని యెడమకడుగులేయించి (Left about turn) యెడమమీదుగా వెనుకకు త్రిప్పి నిలిపి తతిమ్మావారినందరిని తట్టుడు అడుగుపయి—(Mark time) శ్లాఘనీయమయిన నడిని నడిపించి—నిల్చియున్నవారి కుడిచేతిని జేర్చి నిల్చునది.

ఈపనినే పంక్తిగా నడుచునపుడు యుపయోగింపవలసివచ్చిన యెడల—కుడి యెడమలమీదుగా—వెనుకకు త్రిప్పి మొదటి చిన్నవానిని ఆయా ఆజ్ఞలకు తగిన దిక్కులకు త్రిప్పి నిలిపి తతిమ్మావారు నాట్యము తీరున చివరవారల వేగమున నడచి యెదుటముఖముగు పంక్తులు వెనుకముఖమయ పంక్తులుతీరనిల్చునట్లు ఆపు చేయించవలెను. తొట్రుపడనికవడిజడిమలుగానీక నేర్పుతో అలవర్చిఉపాధ్యాయులు మెప్పొందదగు.

ఎడమచక్రము లెఫ్టువీల్ Left Wheel.

[illegible] తరగతులు మొదటిచిన్నవాడు యెడమకుతిప్పి కుడి [illegible] యెడమచేతిమీదుగావంగి యెడమకునడిచి [illegible] మొదటివాడు [illegible]

నేనడచిపోవలయును— యెడమకడను కుడికుడి పాదములు పడునట్లు గొలుసు వరె విడిపోనీక నడువవలెను.

కుడిచక్రము రైట్‌వీల్ Right Wheel.

పైకీతరగతుల మొదటివాడు కుడిపాదముచటనేతట్టి యెడమపాదము కుడికివేసి కుడికివంగి కుడికితిన్నగా నడుచునది. తక్కువారు వానితోనున తట్టి కుడికివంగి వానివెనుకడుగు కలుపుకొనుచు నడచునది.

కుడిమీదుగా వెనుకకు రైట్ ఎబౌట్‌వీల్. Right about wheel.

కుడిమీదుగా వెరుగుటలో కుడివాలచ్చటనే తట్టుచు యెడమకాలు దానికిచుట్టితట్టుచు—తట్టుచు అడుగుమోస్తరుగా వెనుకదిక్కునుతిరిగి నడచునది. తరివాత్రా డు మొదటవాడు తట్టితిరిగిన స్థానమువరకు నడచి అచ్చటనే తట్టిపయివానిని వెంబడించి అడుగునుచేర్చి నడచునది.

ఎడమమీదు వెనుకకు లెఫ్టుఎబౌటువీల్ Left about wheel.

యెడమమీదుగా తిరుగుటలో యెడమకాలచ్చటనే తట్టుచు కుడికాలు దానినిచుట్టి తట్టుచు పైపద్ధతులప్రకార మెపమును జేయును.

వెలుపలచక్రములు ఔట్ ఔట్ వీల్ Out out wheel.

రెండువరుసతరగతులు సమముగా నడచినపుడిచ్చి డీకినటు అంతకంతకధికముగా వీడిపాయునై ముందుకునడవవలెను.

అటులపాయులయి వీడినడచు వరుసలు—లోపలకువంగి ముందుకేనడచుమనకొన్ని అడుగులలో మొదటిద్దరుకలయుతరణి ముందునకు పార్వర్డు Forword అనునాజ్ఞనిచ్చి రెండుతరగతులకలిపి యెప్పటిరీతిని ముందునకునడపునది.

ఈ మొదటిద్దరుకలయుతరిని— ఏఆజ్ఞనివ్వగూరకొనిన ఆయాసంఖ్య లాయాసంఖ్యలతోటి—వెలుపలచక్రముతీరున నడచుచుండును. తిరిగిలోపలచక్రము జెప్పనతిరిగటులజేయుచుండును రిట్లుపాము మెలికలట్లు రమ్యముగనడిపించునది.

ఈ లోపలనుంచి వెనుకకుతిరుగు చక్రములు ఇన్‌వర్డ్సు ఎబౌట్ వీల్ Inwards about wheel రెండువరుసలు లోపలకువంగి వెనుకకుతిరిగినడుచునది.

ఏసంఖ్యకా సంఖ్యడుగు కలిపినడుచునది. వెలుపలనుంచి వెనుక గమనము ఔట్ ఔట్ యెబవుటువీల్ out out aboutwheel ముందుకు నడచు రెండు తరగతులచ్చటనే అడుగు తట్టుపయి వెలపలవయిపుగా వెనెకదిక్కునకు తిరిగినడుచునది.

ఈ Right man center wheel రయిట్ మేన్ సెంటర్‌వీల్ కుడిగుర్తు చక్రము.

ఈ ఆజ్ఞపంక్తిగాగాని పంక్తులుగాగాని నడచునపుడు ఇచ్చి—కుడి మొదటిచివ్వవాడున్నచోటనే తట్టుచు—కుడిచేతిమీదుగా చక్రమురీతిని నెమ్మదిగాతన్ను తాను చుట్టి వచ్చుచుండవలయును. తక్కినవారతనిని చుట్టి—పంక్తి వీడిపోకుండ చివరవారతి తిన్నగానడుచుచు—అతనిచుట్టుచుండవలయును.

యెడమగుర్తు చక్రము లెఫ్టుమాన్ సెంటరువీల్ Left man center wheel

పయిరీతిని యెడమ మొదటివిన్నవానిని గుర్తుజేర్పరచుకొని చుట్టుతిరుగునది.

జండానడక, ఫ్లాగ్‌మార్చి—FLAG MARCH

శ్రీ సమ్యగ్ బైవిత్సాహధాముఁడై ఉపాధ్యాయులందు దృష్టినిలిపి అనగు తడబడకుండే మనమ్ము త్రిగ జేయ రమ్యంబై మాపడులకుమనోహరంబైన నూతన కవాతు.

దీనిని 2 గాని 4 గాని సరితరగతులెన్నిగాని ఏర్పర్చి, మూరెడు దూరము ప్రతి చిన్నవానిమధ్య నుండునట్లు తరగతులుగా నిల్పి [Size with half arm distance] ఈసమాజమున పొట్టిపిల్లలుండు దిక్కునే ఉపాధ్యాయులయిదు బారలదూరమున సమ్ముఖుడై అందరకు కనబడునటుల, గడియ పొడవుగల జోడులట్టాల చిగురున అడుగు వెడల్పుగల ఎరుపు, తెలుపు, గుడ్డలను చెరియొకదానికికట్టియుండినజోడుజండాలను, కుడి ఎడమ చేతులక్రమమునబూని భూమిన్నాని నిల్పి,జండాల సంజ్ఞల దగువ నుదహరించిన యావత్తు కవాతు జాగరూకతతో చేయించి పొంజ్ఞలచేత నేముగించవలయును.

1...రెండు జండాలును చేర్చి తనముంపున క్రిందికి వంచిపట్టియున్న కుడిచేతిజండాను, తలపైకినిడుపుగా ఎత్తి మణికట్టువంచి ఎడమకువాల్చి పట్టిన, అందరువందనమాచరింపవలయును.

2-దానినియథాస్థానమునకునిడుపుగా ఎత్తిపచేయువాల్చి(గం) జేరునది.

3...ఎత్తియున్న జండా ఖాతికడ్డుగా పట్టిన, చేతులచప్పుడు గాకుండ సుఖస్థితిని నిలుపవలయును.

4-అడ్డుగాపట్టియున్న జండా ఎడమచేతిజండాను చేర్చిన (గం) జేరునది.

5...రెండుజండాలు ఆయాకత్తులకుజుట్టి కలయునటుల ముఖమునకు అడ్డుగాపట్టిన,తరగతులు రెండుగాఆయాప్రక్కలకువీడి వెడలువందనంబాచరించి నిల్చియుండునది.

6...తరగతులు వంకరగాను ఎగువదిగువలలోను, పంక్తులువీడి బరాబరిగాయుండకున్నను (ఉపాధ్యాయులు) జండాకత్తులు నిడుపుగాను వానికికట్టియున్న గుడ్డలు క్రిందికి వ్రేలునట్లును చేతులనిడుపుగా ఆయాప్రక్కలకు భుజములు సమానాంతరమునచాచి, దృఢదృష్టిని ముందుచూచునది.

ఆయాజ్ఞచూచిన తక్షణం దృష్టి కుడికినారించి తరగతులు వంకరలు దిద్దుకొని ఎగువదిగువలుసర్దుకొని, వెలవల్లదాపలపంక్తులు కలుప్

కొని, చొట్టనవ్రేళ్ళు ఏకరేఖను తప్పకుండ తాకినట్లు, అంజలి ఘటి
స్తూ ని, యుండునటుల పంక్తుల సవరించుకొని నిల్చునది.

ఉపాధ్యాయులచలనృత్తిని సురుకుమాపుల సరియుగనై ఎవని పై
ఎటుల దృష్టిసారించునో వారివరుస తప్పుగా గ్రహించి, విశేషములతో
తత్క్షణం దిద్దుకొని పద్ధతితో క్రమపంక్తినికలసి యుండునది.

నడిచేటప్పుడు, నిల్చునప్పుడు, మహావేగంబుతో సంఘర్షణ చేర
చేటప్పుడు, సంగరసాధకంబులగు సంజ్ఞలగు గరచేటప్పుడు*ప్రక్కగానే
తెంచు పంక్తులు వేగ పంక్తిముందునకురికి సదిలరబుగాను, ఆరవయాజ్ఞ
ను ఆసక్తితోజూచు, నెట్టితప్పుయినను వస్త్ర పడితోడద్ది, క్రమముగా
యాజ్ఞలకు గాచియుండేది. (ముక్కంటి, మరిదాత, ముకళీధరుండైన
యోకవిశబారిన మానించుచెట్లు) భక్తిశ్రద్ధలతోను భయవినయముల
తో చేయువలయుననుసామెతజుండి —

7..ఉపాధ్యాయులు ఎదుటనిల్చి రెండుచేతులు నీడుపుగా తలపైకి
యెత్తి జండాగుడ్డలు వీపునకుతాకునట్లు వెనుకకువంచిన్నశిష్యులు నడు
ముపట్టుకొని ఛాతీ వెనుకకువిరచి, గడ్డముఛాతికంటునటుల తలముందునకు
వంచి పైఆజ్ఞకు వేచి ఉండునది.

8-ఎడమచేతిజండా ఎడమవైపున ఎడమసీలమడమవద్దభూమినాని, కుడి
జండా ఎడమభుజమునకు తాకునట్లు కుడిచేయితలపైనుండి ఉండెడమకు
వాల్చినతరగతులవారు. ఎడమచేయి ఎడమదిక్కునభూమినాని, కుడిచేయి
తలపైనుండి వాల్చి, ఆరచేయి, ముందునకుండునట్లుచూపుడువ్రేలు ఎడ
మభుజసిఖరముపైన నానుచు ముందుచూచుచుండునది.

9......కుడిచేతిజండా పైరీతిని కుడినాని, ఎడమచేతిజండా కుడిభు
జమునానునట్లు తలచుట్టి, తెచ్చిన పైదానికి వ్యతిరేకముగా జేయునది

10.....రెండుజండాలు ఉపాధ్యాయులముందల భూమినాని, అచ
టనుండి మోచక్రముగా కొనితెచ్చి, కుడిసీల మడమదాపునానిన*పం
క్తులన్నియుకుడిచేయున్నవైపునకుకుడిపైతిరుగవలయును Right turn

11- పైరీతినడుమనానినచో*ఎడమపైఎడమకుతిరుగవలయును Left turn

12.....పైరీతిని కుడినుండి తెచ్చి వెనుకనానిన * కుడిచేతిమీదుగా

వెనుకకుతిరిగి పాదమ్ములుకలుపుకొని నిల్చునది (Right about)

13.....ఎడమనుండి చుట్టితెచ్చి పైరీతి వెనుకనానిన ఎడమపైవె
నుకకుతిరిగి పాదముకల్పి నిల్చునది. (Left about)

14.....చేతులును జండాలును నిడుపుగా ఛాతీయెదుట కలయబట్టి
యయాప్రక్కలకు భుజముల సమానాంతరమున చాచిన*పంక్తులు ఆ
యాప్రక్కలకు వీడి అంతకంతకుదూరమై పంక్తులువీడి దూరమగునట్లు
నడచుచుండునది. (Out out Wheel)

15...వలయునంతదూర మట్టులయేపట్టియుంచిన * నడుచుచుండునది
నెమ్మదిగా నిడుపుగా ఛాతీయెదుట జేర్చిన * ముందుకై నడుచుచునే
పంక్తులుకలయునది. (Inward wheel)

16.....చేతులునిడుపుగాను జండాలాకాశమువైపున యుండునట్లు
పట్టియుంచి రెండుపిడికిళ్లు ఛాతీనానినచో*లోనికితిరిగి వెనుకముఖమై
పంక్తులుకలసి నడుచుచుండునది (Inward about wheel)

17.....అచటనుండి విడదీసి భుజములపిడికిళ్లానునట్లు జండాలాయా
ప్రక్కలదిమిన*ఆయాప్రక్కలకుతిరిగి వెనుక ముఖమై మొదటిచిన్నవ్యాం
గ్రు సరిగా ఏకరేఖపైన్ని వెనుకవాదు వారింగలసియును నడచుచుండు
నది. (Out out about wheel)

18.....రెండుజండాలు చేతులు ముందునకుచాచి పట్టి కుడిమీదు
గా చుట్టితెచ్చి కుడిభుజముపై పిడికిళ్లానిపట్టి ఎడమభుజముపై జండాల
చూపుచుండిన*పంక్తులన్నియు కుడిమీదుగా వలయాకృతిగా చుట్టివ
చ్చి వెనుకకు నడుచునది. (Right about wheel)

19.....పైపక్రికారముచే చాచిపట్టి ఎడమమీదుగాచుట్టితెచ్చి ఎడమ
భుజముపై పిడికిళ్లాని కుడిభుజముపై జండాల జూపుచుండిన పంక్తులు
ఎడమమీదుగా వలయాకృతిగాచుట్టివచ్చి ఎడమదిక్కుపై వెనుకకు
తిరిగి వచ్చుచుండునది. (Left about wheel)

20.....నిల్చుట — మాట్లు Halt ఉపాధ్యాయులెదుటను పరుగున
వచ్చి కాళ్లమధ్య మూరెడముండునట్లునిల్చి, జండాలకొనలాయా
మోకాళ్ల వ్రేళ్లదాపునాని, తమ్ముచూచుచుండిన బాలురు పంక్తిగం

కరశేకుండ దిద్దుకొనుచు నకరిపై మరివక్షమఉదక్షుండ ఎక్కువతక్కువ దూరమై తొలగకుండ సర్దుకొనుచు లక్ష్యశుద్ధికలిగి ముందువీక్షించు చూ నిల్చియుండవలయును.

21......నడచుట-మార్చ్ March ఉ॥ కాళ్లుకలుపుకొని చేతులుజండాల నిడుపుగా ముందునకుసాచి వెనుకకై నడచుచు తమ్ములక్ష్యంపు చుండిన భా॥ ఉన్న క్రమముననే ముందునకందరేకయుసుగున నడచుచుండవలయును.

22......అడుగుత్రొక్కుట-మార్క్-టైమ్ (Mark time)ఉ॥ రెండుజండాలు ఛాతీయెత్తున ముందునకుచాపి ఒకటితరువాత ఒకటి చొప్పున చేతినిమునుననే భూమికై దించి ఎత్తుచుండిన, బాలురు ఒకటెత్తరువాతయొకటిచొప్పున 1 అంగుళము పైకెత్తుచు అచ్చటనేతట్టుచూరావలయును. జండాలెత్తునపుడు యెత్తుచూ, దించునపుడు దించుచూ, క్రీలుబొమ్మలమాదిరి అందరొక్కపారి నటింపవలయును.

23......నాట్యంపునడక-మార్కింగ్ మార్చ్ Marking march ఉ॥ రెండుచేతులు ప్రక్కలనాని, ముంజేతులు జండాలతోకూడా ముందునకుజాపియుంచి ఒకటితరువాత యొకటిచొప్పున ముందునకుచాపుచు క్రిందికిలాగి యథాస్థానమునకు తెచ్చుచుండిన, బాలుర అరంగుళము లపై చప్పుడగు నట్లడుగానుచు నాట్యంబురీతి నడచుచుండవలయును.

24......కలయుట-meat మీట్ ఉ॥ జండాలముందునకుచాపి, ముక్కునకుసూటిగాను నాభియెత్తునను అర్ధచక్రములభాతిని కలుపుచుండిన బా॥ పంక్తులుకలసి, వరుసల్లుపరచి సమానాంతరముల నడువవలయును.

25......వీడుట-ఎపార్టు Apart ఉ॥ చేతియెత్తుననిడుపుగా ముందుచాపియున్న భుజములయెత్తునకు ఆయాప్రక్కలకు విడదీయుచుండిన బా॥ పంక్తులు అర్ధచంద్రాకృతిగా వీడి నడుచుచుండవలయును.

[illegible] ఉ॥ 5 వ ఆర్డరుప్రకారము ముఖమునకు అడ్డగాపట్టిన బా॥ పెద్దలువందనమాచరించి ఉ॥ జండాలుప్రక్కలకై విసిరి, ఆయాసీలమ్ము లబాపున భూమినానిన భాశ్వతరగతులు వినయపూర్వకముగ నిష్క్రమించి పోవలయును.

Y. S. R.

జండాలవాడు-ఫ్లాగ్ డ్రిల్-FLAG DRILL

1 గజముపొడవుగల కోడులట్రాలకు చిగురున జండాలుచుట్టియుంచి రెండుచేతుల రెండుజండాలపట్టి జండాలాకాశము వైపుమండునటుల, భుజశిఖరములయెత్తున-చేతులు నిడుపుగాపట్టి-ప్రతివానివద్ద మూరెడు దూరముండునట్లు నిల్పియుంచవలెను.

జండాలవాడునకు సిద్ధముగండు- రెడీఫర్ ఫ్లాగ్ డ్రిల్.

6 వపారమున-ప్రిపేర్. కమెన్స-మోస్తర్లుచెప్పి అపరిశ్రమమేర్పరచవలెను.

1వ అభ్యాసము ఫస్టుప్రాక్టిస్ FirstPractice

ఒకటి One ఒక్ — రెండుజండాలుచక్రములవలె-మణికట్లు పట్టునువెనుకకుగుండి యథాస్థానమునకుతెచ్చుచు 6 సార్లు చక్రములవలెత్రిప్పి ఆపవలయును.

—(పంక్తులమొదటి ఆఖరువాండ్రుమట్టుకు అందరకు వినబడునట్లు ఒకొకప్పని కొక్కొక్కటి హెచ్చింపుచు లెక్కింపుచుండవలెను.)—

రెండు టు 2 — మణికట్లుక్రిందికిత్రిప్పి యెదటనుండువాని మోకాళ్ళపైతట్టినట్లు రెంటినితట్టి 1, వెంటనే తలపైకియెత్తి భుజమెత్తున విసిరితట్టి 2, ఒకమోచేతికిరెండవది అడ్డముగా లోనుండిపైకెత్తితట్టి 3, అచటనుండియే ఆయాప్రక్కలకు తలపైగావిసరి ముందునకలిపి 4, ఆయాప్రక్కలకువిసిరి 5, పాదముల ఆయాప్రక్కలఅనునది 6

మూడు 3 త్రి — ఎడమమోచేయి తలపైనానునట్లును-కుడిమోచేయి వీపునకడ్డగునట్లును ఒక్కసారిగావిసరి 1, యథాస్థానమునకువిప్పి 2, వ్యతిరిక్తముగావిసరి 3 విప్పి 4, చేతులు నిడుపుగా తలపైకెత్తి మోన వెనకకువిరిసి జండాలచూచుట 5 అతివడి, గా ముందునకు విసిరి జండాలు వీపునైపునయుండునటుల-దండలనందునకు విసిరి దండలను కర్రలనొక్కిపట్టి, చేతులువిడిచి(ఫో)నిలుచుట 6

2 వ అభ్యాసము సెకండుప్రాక్టిస్ Second Practice

—రెండుజండాలు భూమికై వేలవేసి తగిననిల్పున నిల్చునది.—

ఒకటి 1 వన్ — రెండుజండాలు పయికెత్తుటలో కుడిచేయి తలపయికినిడుపుగాను ఎడమచేయి (జండా ఆకాశమువయిపునకు గుప్పిటనిల్పియుండునటుల) ముందునకు చాపుచుండవలయును.

మార్పుడు చేంజి Change — మొదటిస్థితికితెచ్చి వెంటనే పయిదానికిమార్పుగా ఎడమచేయితలపయికి, రెండవది ముందునకు, మార్చుచుండవలయును.

రెండు 2 టు — కుడిచేతిజండా వీపునంటునటుల తలపయికినిడుపుగాయెత్తి ఎడమచేయివీపునంటునటుల జండా కుడివయిపునకునిడుపుగా కాన్పించునటుల వీపునకడ్డముగా పట్టవలయును.

మార్పుడు చేంజి Change — పయిదానికి వ్యతిరిక్తముగా ఎడమచేయిపయికెత్తి కుడిచేయి వీపునకడ్డముపట్టవలయును.

మూడు త్రి 3 — కాలివేళ్ళవయిపున భూమినానియున్న రెండుజండాలు, చేతులునిడుపుగనే ఆకాశమువయిపునకు పోనిచ్చిఅచ్చటనుండి నడుమువెనుకకు విరిచి, జండాలువీపువయిపున క్రిందికిపోనిచ్చి, మడమకివెనుక భూమినానుచుండవలయును.

కుడికిమార్పుడు రైటుచేంజి Right Change	కటారున తలపయికి నిడుపుగా తెచ్చి కుడిచేతిజండా చిగురు భూమినానునట్లు కుడికివంగి, ఎడమదండ ఎడమచేతికి చాచి చేయి తలపయి నున్నట్లు ఆచేతిజండా భూమినిజూచు చుండునట్లు కుడికివంగి ఆకాశము వయిపునకు చూచుచుండవలయును.
ఎడమకుమార్పుడు Left Change లెఫ్టు చేంజి	ఆచటనుండియే చేతులు నిడుపుగానే-ఎడమకువంచి పైరీతికి వ్యతిరిక్తముగా చేయుచుండవలయును.

3 వఅభ్యాసము థర్డ్‌ప్రాక్టిస్ Third Practice

ఒకటి వన్ 1	జండాలాకాశము వైపునందునట్లుల రెండుచేతులు ఝాంయునకు నిడుపుగాచాచునది.
రెండు టు 2	ఆచటనుండి ఆకాశము వైపునకు పొడిచి కుడిచేయి ఛాతీకడ్డుగాను- యెడమ చేయి ఎడమ వైపునకు నిడుపుగాను జండాలాకాశము వైపునుండునట్లు దింపునది.
మార్పుడు చేంజి Change	ఎడమచేయి ఛాతీకడ్డముగాను కుడిచేయి కుడివైపునకు నిడుపుగాను మార్చుచుండవలెను.
త్రీ—3 Three	మోచేతులు ప్రక్కలంటునట్లుల-పిడికిళ్లు భుజశిఖరములకంటునట్లుల ప్రక్కలనదిమి-వెంటనే రెండుచేతులు నిడుపగునట్లు కుడిచేయి మీదుగా పొడిచి, ఆప్రక్కకు పంజాలపైలేచి, మెడెత్తి జండాలు చూడవలెను.
మార్పుడు ఛేంజి Change	వెంటనే మోచేతులు ప్రక్కలకదిమి మడమలు భూమినానుటలో ముందునకుతిరిగి ఎడమకు పైరీతిని పొడిచి-చూచునది.

నాల్గవఅభ్యాసము ఫోర్తుప్రాక్టిస్ Fourth Practice

ఒకటి వన్ One	ఎడమకాలు 18 అం॥ ఎడమకు వేసి మణికట్లులోనికి త్రిప్పి-ఛాతీమీదుగా జండాలాకాశము వైపునకు పొడిచి అట్లు చూడవలయును.
దింపుడు డౌన్ Down	వెళ్ళినదారినే తెచ్చి దించి యథాస్థానమున వాల్చియుండు-చూడవలెను.
రెండు 2 టు	పంజాలపైలేచి-కుడిమీదుగా తొడలు మెలిపడునటుల వెనుకకుతిరిగి-తిరుగుటలో జండాలాకాశము వైపునకు పొడిచి వాటిని చూడవలయును.
మార్పుడు ఛేంజి Change	ఆచటనుండి చక్రాకారముగా-ఎడమకు తెచ్చి-పంజాలపై ఎడమకు దిరిగి పైరీతిచూడవలయును.
మూడు త్రి	ఆచటనుండి కుడికి తిరిగటువ్రక్కగా వంగి ఆకుడివైపునకే చేతులునిడుపగునట్లు పొడిచి చూచునది.
మార్పుడు ఛేంజి change	ఆచటనుండి చక్రాకారముగా క్రిందివైపుగానే తెచ్చి ఎడమకు తిరిగటు పొడుచునది

[illegible] మిగలసాధకములు-అమితముగ ఫ్లాగ్‌మార్చియందును, ఫిజికల్‌డ్రిల్లుయందును, మార్కడ్రిల్ యందును అనేకవిధములలో వీలైనవి జండాలతో, చేయించవలెను.

Y. S. R.

ఇవి ఖురలీజంటపిల్లలవలె నుండవలెను.
[illegible]రము ఒక పిడికిలికమరియుండిన చాలును. రూపమంతయు గదపోలిక ఐనను వారివారి మోకాలియెత్తునుండి వానికితగినబలువు లావును గలిగియుండవలయును. గదకు-చెప్పియున్నకర్రలతో చేయింపదగును.

ఇయ్యవిగదా సాధకమునకు ముందు [illegible]రాందూదేశపు ముఖ్యసాధకము. అయినను సర్వసామాపుటచే క్లుప్తముగ నిచటవ్రాసి ముగించితిని.
ముగ్దరలకు లోడీ అను నామాంతరము కదు. వ్రేళ్లకు మణికట్లకు చేతులకు, భుజములకు మెడనరములకు మేలుసాధకము.
[illegible]ముల మీాశయనగృహమందు భద్రపరచి దినసంధ్యల వి[illegible]యుచుండినచో సుకుమారనీరసాంగులుకఠినగృహాంగులై భుజబల[illegible] సుందరవిగ్రహులగుదురు.
[illegible]గిన వైశాల్యమైనస్థానముయొక్క మధ్యభాగమున వరగతిని [illegible]గములుగాను ప్రతి విద్యార్థి నడుమ నేటుజూచిన రెండుబా[illegible]నునట్లేర్పరచి చెప్పునది.
[illegible]ముగ్దరసాధకము—Indian clubs-ఇండియన్‌క్లబ్సు

[illegible] } గంభీరనిలుపున మోచేతులు ప్రక్కలంటియేయుంచి మోచేతిక్రింది భాగము నిడుపుగా ముందునకుచాచి [illegible]ములు బిగియబటి చిగురుస్థానము భుజశిఖరముల నానున[illegible]ట్టి నిల్చునది.

మణికట్లచక్రము—Wrist Circle రిస్టుసర్కిల్సు

[illegible] [illegible]rount } భుజములనానియున్న మేరువులను నిడుపుగా ఆకాశము వైపునకు తీసుకొనివచ్చి అచటనుండి [illegible]ందునకువిడిచి మణికట్లు ముందునకుత్రిప్పుచు భుజములప్రక్కల [illegible]స్థానములకు దిగబట్టి తెచ్చి అదేప్రకారము మణికట్లుమా[illegible]ండవలెను.

వెనుకకు } ప్రైప్రకారమెబట్టి వెనుకకువిడి
రియర్ Rear } తెచ్చుచుండవలయును. (మో
టిమే యుండవలెను,

2 మోచేతిచక్రము-Elbow circle-ఎల్బోసర్కిల్

ముందునకు } మణికట్లు ముందునకువిసరి, విసరు
ఫ్రంట్ Front } తులు నాభిదాపునను, వానినిజుట్టి
వెనుకకు వలయాకృతిగా తెచ్చియధాస్థానంబునసల్పుచుం.

వెనుకకు } అదేప్రకారము వెనుకకు విసిరి, ముందునకు
Rear రియర్ } చేతులజుట్టుచు మోచేతులు నాభిచుట్టుచు.

శరీరము దృఢపర్చి చలింపక చేయవలయును.

3 భుజచక్రములు షోల్డర్ సర్కిల్స్ Shoulder circle

ముందునకు } మోచేతులు ముందునకురానిచ్చి వెంటనే
ఫ్రంట్ Front } ముందునకు విసరి ఆయాభుజముల ఆయావ
ఒకటి పిమ్మట యొకటిచొప్పున చుట్టి తెచ్చుచూ మోచేతుల
ముందున చక్రములరీతిని త్రిప్పుచూ రావలయును

వెనుకకు } మోచేతులు ముందునకు తెచ్చుటలోనే ముగ్గ
Rear రియర్ } డమాదుగా వెనుకకుపోనిచ్చి భుజములంజుట్టి వ
ముందునుండి ఒకటితరువాతయొకటిచొప్పునయాపి జేయుచుండవలెను.

ఇవియన్నియు బాగుగా యలవడినపిమ్మట రెండుచేతులవ
క్కసారిగా వడిగా మనోహరముగా అందరొక్కసారిగా చేయుట అ
లవర్చుకొన్నునది. (ఉపాధ్యాయుడు దబ్బమ్మువరక కుడి; ఎడమ, ఆజ్ఞ
లిచ్చుచు హెచ్చరిక పుట్టించుచుండునది.)

4 వీపుచక్రములు Back circles బ్యాక్ సర్కిల్స

కుడి-రైట్ } మోచేతులు తటాలున ముందునకురానిచ్చి వెంటనే
Right } ముగ్గర కుడిపెడతలమీదుగా ఎడమభుజముపైపునకు
నిచ్చి వీపునుజుట్టి దెచ్చి భుజమెత్తునాపి యుండవలయును.

ఎడమ } వెంటనే ఎడమముగ్గర ఎడమపెడతలమీదుగా కుడిభు
Left లెఫ్టు } జపైపునకుపోనిచ్చి ప్రైప్రకారము చుట్టి తెచ్చునది

(ప్రైప్రకారములవడినపిమ్మట రెండుచేతులొక్కసారి జేయ

5. చెవిచక్రము. Ear circle. ఇయర్ సర్కిల్

కుడి రైట్ } మోచేతులుకొడిదినట్లు ముందునకుతెచ్చి, కుడి పెడతల చెవి
Right. } నిచుట్టి, చక్రము వలెతెచ్చి, ఆపుచుండునది.

ఎడమ లెఫ్టు } వెంటనే ఎడమముగ్గర పెడతలమీదుగా చెవినిచుట్టి తెచ్చు
Left. } చుండునది. పిమ్మట రెండుచేతులొక్కసారిగా చుట్టునది.

6. తలచక్రములు. Head circles. హెడ్ సర్కిల్సు.

కుడి ఎడమలు. } మోచేతులు చెవియెత్తున ముందునకుఎత్తి, ఒకటితర
రైట్ అండ్ లెఫ్టు } ువాత మరొకటిచొప్పున వేగముగ చుట్టి, ఆపితిరిగి
Right and left } చుట్టు తెచ్చుచుండునది.

కలిపి జేయుడు. } 2 మోచేతులు ఒక్కసారిగా చెవిఎత్తునకు యెత్తి
Together టుగదర్ } వక్కసారిగా కలిపి జేయుచుండునది. ముగ్గరొక
టినొకటంటకుండ పైక్రిందుగా మార్చుచూ జేయునది.

నిడుపు చేచక్రము. Straightarm circle. స్ట్రైట్ ఆర్మ్ సర్కిల్.

ఆరంభించుడు } రెండుచేతులు ముందునకు నిడుపగునట్లు తెచ్చి కుడిచే
కమ్మెన్సు } యి ఎడమకు, ఎడమచేయి కుడికి, నిడుపుగా వెనుకకు
Commence. } విసరి తలవెనుకపైపున చక్రములజుట్టి, తారుమారుగా
కూడ చేయుచుండవలయును.

చేతిముందు చక్రములు Hand front circles హాండ్ ఫ్రంట్ సర్కిల్సు

ఆరంభించుడు } చేతులు ముడిచియేయుంచి, కుడిముగ్గర ఎడమభుజ
Commence } ముమీదుగాను ఎడమముగ్గర కుడిభుజముమీదుగాను
కమ్మెన్సు. } పోనిచ్చి ఆయామోకాళ్లమీదుగా ఒకటివెనుక మరొ
కటిచొప్పున పోనిచ్చుచూ, ఆయామోకాళ్లమీదుగా
చుట్టితెచ్చి, ఆపియాపి జేయుచుండవలయును,
(పిమ్మటకలిపి జేయుడు—Together— టుగదరాజ్ఞనిచ్చునది,
రెండుచేతులొక్కసారిగా చేయుచుండవలయును.)

కూడిక చక్రములు. Combined Circles కంబైండు సర్కిల్సు

ఆరంభించుడు } ప్రతిచేతను-వెనుకను ముందును చక్రములు కలిపి -
Commence } జేయుచుండవలయును. (అలవడినపిమ్మట వెనుకనుము
కమ్మెన్సు } ందును రెండుచేతులొక్కసారిగా జేయుచుండవలెను,

ఆకాశపోటుచక్రము. Sky Shooting Circle స్కైషూటింగ్ సర్కిల్.

కుడియెడమలకు Right and left రైట్. అండ్ లెఫ్టు. చేతులు నిడుపుగా పైకెత్తి, అటునుండి రెండవదిక్కునకు వెనుకకై విసిరివీపువైపున చక్రాకారముగా తిరిగి, భుజశిఖరముమీదికి రావేగమే ఆకాశము వైపునకు పొడిచి ముడుచుచుండునది.


వ్యతిరిక్తచక్రములు. Opposite circles. ఆపోజిట్ సర్కిల్లు పై చక్రములకు వ్యతిరిక్తముగా పిడులమీదుగాపోనిచ్చి, వీపుమీదుగా మణికట్లు వెనుకకు విరిచి, త్రిప్పి, వ్యతిరిక్త భుజశిఖరము మీదుగా తలపైకి రావేగమే, ఆకాశము వైపునకు పొడిచి, ముడుచుచుండేది.

☞ అలవడినపిమ్మట రెండుచేతులు ఒక్కసారిగా వెనుకనుండి త్రిప్పియు, పిమ్మట ముందు వెనుక వ్యతిరిక్తచక్రములు కలిపి జేసియు, అనేక దిక్కుల అనేకవిధములు పొడిచి, ముడిచి జేసియు, చేయెట్లెట్లు తిరుగునో అట్లట్లుత్రిప్పి ముందునకు వెనుకకు ప్రక్కలకు పైదిక్కునకు పొడిచి ముడిచియు, కరలాఘవంబుజూపి, చూపరులు మెచ్చునట్లును కన్నులుమిరుమిట్లుగులాగున పేర్చి మెప్పొందవలయును.

ఇది శ్రీమదేలూరివంశ కలశజలధిసుధాకర బ్రహ్మానుదర్శనపుత్ర,
బలరామహంతి వేంకటాచలపౌత్ర, విబుధజనవిధేయ
శ్రీరామచంద్ర నామధేయ ప్రణీతంబైన శ్రీవ్యాయా
మశాస్త్రంబునందు — లంఘనభేదంబులును, గమన
ప్రకారవిశేషంబులును, జండానవకయు,
జండాకవాదునము, ముద్గరసాధకం
బులు, గల నాల్గవభాగము
సమాప్తము, శ్రీరస్తు.
విజయస్తు. శ్రీశ్రీశ్రీ.







END OF
TITLE